## టచ్ చేయాలంటే భయపడాలి

(మొదటిపేజీ తరువాయి)


మరింత పెంచుకుంటోంది. తాజాగా రూ.11,000 కోట్ల వ్యయంతో 12 సుఖోయ్ సు-30ఎం కేఐలను కొనుగోలకు రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆమోదం తెలిపింది. వీటిని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) తయారు చేయనుంది. విమానం అవసరాలకు అనుగుణంగా 60 శాతం కంటే ఎక్కువ స్వదేశీ కంటెంట్‌ను కలిగి ఉంటుంది. ఇవి బహుళ భారతీయ ఆయుధాలు మరియు సెన్సార్లతో కూడిన అత్యంత ఆధునిక సుఖోయ్ సు-30 విమానం అని రక్షణ అధికారులు తెలిపారు. సెప్టెంబరు 15న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ నివేదించింది. అలాగే, భారత నావికాదళం కోసం సర్వే నౌకల సేకరణకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డిఏసి) శుక్రవారం ఆమోదం తెలిపింది.

## బ్రిటన్‌ను బెంబేలెత్తిస్తోన్న అమెరికన్ బుల్లీ..!

(మొదటిపేజీ తరువాయి)

రిషి సునాక్ వెల్లడించారు. ఈ ఏడాది చివరి నాటికి దీనిపై నిషేధం అమలు చేస్తామన్నారు. 'అమెరికన్ ఎక్స్‌ఎల్ బుల్లీ' జాతి శునకాలు మన ప్రాంతంలో అత్యంత ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా చిన్నారులకు. ఇటీవల జరిగిన దాడికి సంబంధించిన భయానక పరిస్థితిని మనమందరం చూశాం. గురువారం కూడా అమెరికన్ ఎక్స్‌ఎల్ బుల్లీ జాతి శునకం ఓ వ్యక్తిపై దాడి చేసి, తీవ్ర గాయాలకు కారణమయ్యింది. ఈ తరహా దాడుల ధోరణి కొన్ని శునకాలకే పరిమితం కాదని స్పష్టమవుతోంది' అని రిషి సునాక్ పేర్కొన్నారు. తమ కుక్కలను అదుపులో పెట్టుకోవాల్సిన బాధ్యత వాటి యజమానులకే ఉన్నప్పటికీ.. ఈ తరహా దాడులకు అడ్డుకట్ట వేసి, పౌరులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బ్రిటన్‌లో 2021 నుంచి ఇప్పటివరకు శునకాల దాడుల్లో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలే ఓ 11 ఏళ్ల చిన్నారి చనిపోగా.. తాజాగా ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇలా వరుస దాడులకు పాల్పడుతోన్న శునకాల జాతులను నిర్వచించి, ఆ సమాచారాన్ని ఇవ్వాలని తన మంత్రులకు చెప్పినట్లు బ్రిటన్ పీఎం రిషి సునాక్ వెల్లడించారు. తద్వారా 'ప్రమాదకర శునకాల' కింద ఈ ఏడాది చివరినాటికి వాటిని నిషేధించవచ్చని అన్నారు. శునకాల దాడులు ఎక్కువవుతోన్న నేపథ్యంలో బ్రిటన్ ప్రజలకు భరోసా కల్పిస్తూ రిషి సునాక్ ఓ వీడియో విడుదల చేశారు.

## ఆదిత్య ఎల్1.. నాలుగో భూ కక్ష్య పెంపు విజయవంతం




బెంగుళూరు, సెప్టెంబర్ 15 : సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2న తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట నుంచి ఆదిత్య ఎల్1 మిషన్ను మోసుకొని రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం ఈ మిషన్ విజయవంతంగా కొనసాగుతోంది. ఒక్కో దశను సక్సెస్‌ఫుల్‌గా దాటుకుంటూ వ్యోమనౌక సూర్యుడివైపు దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు ఇస్రో శాస్త్రవేత్తలు మూడుసార్లు ఆదిత్య ఎల్1 మిషన్ కక్ష్యను పొడిగించారు. శుక్రవారం తెల్లవారుజామున ఇస్రో శాస్త్రవేత్తలు మరోసారి ఆదిత్య ఎల్1 స్పేష్‌షిప్ కక్ష్యను పొడిగించారు. ప్రస్తుతం 96కి.మీX71767 కి.మీ కక్ష్యలో ఉన్న ఆదిత్య ఎల్-1.. శుక్రవారం 256కి.మీX121973 కి.మీ దూరంలో ఉన్న కక్ష్యలోకి ప్రవేశించింది. నాలుగోసారి కక్ష్య పెంపు ప్రక్రియ విజయవంతమయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. కక్ష పొడిగిస్తున్న సమయంలో ఆదిత్య ఎల్1 శాటిలైట్.. బెంగళూరు, మారిషస్, పోర్టు బ్లెయిర్‌లో ఉన్న ఇస్రో స్టేషన్లు ట్రాక్ చేశాయని తెలిపారు. ఇక ఐదోసారి కక్ష్య పొడిగింపు ప్రక్రియను సెప్టెంబర్ 19న ఉదయం 2 గంటలకు చేపట్టనున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం ఆదిత్య ఎల్1 శాటిలైట్ విజయవంతంగా లాంగ్రేజ్ పాయింట్ వైపు దూసుకెళ్తోంది. ప్రయోగం చేపట్టినప్పటి నుంచి మొత్తం 125 రోజుల పాటు స్పేష్‌షిప్ 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించనుంది. ఆ తర్వాత లాంగ్రేజ్ పాయింట్ వద్ద ఉండే దీర్ఘవృత్తాకార కక్షలోకి ప్రవేశిస్తుంది. మొత్తం 7 పేలోడ్లను ఈ రాకెట్ మోసుకెళ్తోంది.

## 175 మంది మృతి.. 96 మృతదేహాలు మార్చురీలోనే..

(మొదటిపేజీ తరువాయి)

మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా కల్లోల పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. మే 3న ప్రారంభమైన ఈ ఘర్షణలు ఇప్పటికీ చల్లారలేదు. అక్కడక్కడా అల్లరి మూకలు రెచ్చిపోతూనే ఉన్నారు. కాగా, ఈశాన్య రాష్ట్రంలో హింస చెలరేగినప్పటి నుంచి ఇప్పటి వరకూ 175 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తాజాగా వెల్లడించారు. 175 మందిలో ఇప్పటికీ గుర్తించని 96 మృతదేహాలు మార్చురీలో ఉన్నట్లు చెప్పారు. ఈ ఘర్షణల్లో 1,118 మంది గాయపడ్డారని.. సుమారు 33 మంది అదృశ్యమైనట్లు ఆ రాష్ట్ర పోలీసులు తెలిపారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై కొన్ని కీలక గణాంకాలను పోలీసు శాఖ తాజాగా విడుదల చేసింది. ఆ డేటా ప్రకారం.. ఈ హింసలో కనీసం 5,172 అగ్ని ప్రమాద ఘటనలు చోటు చేసుకున్నాయి. అందులో 4,786 ఇళ్లు, 386 మతపరమైన ప్రదేశాలకు (254 చర్చిలు, 132 దేవాలయాలు) అల్లరి మూకలు నిప్పు పెట్టారు. హింస ప్రారంభమైనప్పటి నుండి రాష్ట్ర ఆయుధగారం నుంచి 5,668 ఆయుధాలు లూటీకి గురయ్యాయి. అందులో 1,329 ఆయుధాలను భద్రతా బలగాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయి. అదేవిధంగా అల్లరి మూకల నుంచి 15,050 మందుగుండు సామగ్రి, 400 బాంబులు భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. రాష్ట్రంలో కనీసం 360 అక్రమ బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేశారు. కాగా, కుకీ, మెయిటీ కమ్యూనిటీల మధ్య నెలకొన్న ఘర్షణలతో దాదాపు నాలుగు నెలలుగా మణిపూర్ అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ఈశాన్య రాష్ట్రంలో నెలకొన్న జాత్యహంకార ఘర్షణలను చల్లార్చేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. అయినప్పటికీ శాంతి నెలకొనడం లేదు కదా రోజురోజుకూ ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత క్షీణిస్తున్నాయి. ఇప్పటికీ కొందరు అల్లరి మూకలు, నిషేధిత ఉగ్రవాదులు అక్కడక్కడా దాడులకు పాల్పడుతున్నారు.

# కాంగ్రెస్‌లో జోష్





హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత విధాన నిర్ణాయక మండలి అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలకు సర్వం సిద్ధమైంది. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్లో శని, ఆదివారాల్లో జరగనున్న ఈ సమావేశాల్లో కాంగ్రెస్ అతిరథ మహారథులంతా పాల్గొననున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని.. నేడు మధ్యాహ్నం సీడబ్ల్యూసీ సభ్యులకు టీపీసీసీ విందు అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సీడబ్ల్యూసీ భేటీ మొదలవుతుందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. సీడబ్ల్యూసీ భేటీ ముగిసే మరునాటి నుంచే పార్లమెంటు ప్రత్యేక భేటీ జరుగుతుండటం, ఆ సమావేశాల్లో కేంద్రం పలు కీలక బిల్లులను ప్రవేశపెడుతుందన్న అంచనాల నేపథ్యంలో.. హైదరాబాద్ సీడబ్ల్యూసీ సమావేశాల్లో ఏం చర్చిస్తారు? ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపై దేశ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శని, ఆదివారాల్లో జరిగే ఈ సమావేశాల్లో ఐదు కీలక అంశాలపై కాంగ్రెస్ పార్టీ చర్చించనుంది. 'త్వరలోనే జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, భారత్ జోడో యాత్ర-2 నిర్వహణ, 2024 లోక్సభ ఎన్నికలు, ఆ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని పార్టీల మధ్య సీట్ల పంపకాలు, ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వైఖరి'పై కాంగ్రెస్ కీలక నేతలు చర్చించి పలు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇదే సమయంలో దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అదానీ వ్యవహారం, ఎన్డీయేకు వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతృత్వంలో చేపట్టాల్సిన పోరాట కార్యాచరణ, ఇండియా కూటమిలో లేని ప్రాంతీయ పార్టీలను ఆయా రాష్ట్రాల్లో ఎదుర్కోవాల్సిన తీరు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**తెలంగాణ పార్టీలో జోష్ కోసం**

త్వరలో తెలంగాణతోపాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మిజోరం రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో హైదరాబాద్లోనే సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపింది. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్కు గెలుపు అవకాశాలు ఉన్నాయన్న అంచనాలు ఉన్నాయని.. ఈ క్రమంలో రాష్ట్ర కేడర్లో జోష్ నింపడం, బీఆర్ఎస్ను దీటుగా ఎదుర్కొంటామనే సంకేతాలను ఇవ్వడం కోసం ఇక్కడ సమావేశాలు పెట్టారని చర్చ జరుగుతోంది.

**శుక్రవారమే చేరుకున్న 52 మంది**

సీడబ్ల్యూసీలోని సాధారణ సభ్యులతోపాటు శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు కలిపి మొత్తం 84మంది సమావేశాలకు హాజరుకానున్నారు. శుక్రవారమే 52 మంది హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరిలో హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, సీడబ్ల్యూసీ సభ్యులు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ఏకే ఆంటోనీ, రమేశ్ చెన్నితాల, కొడుక్కునిల్ సురేశ్, శశిథరూర్, రణదీప్సింగ్ సూర్జేవాలా, రాజీవ్‌శుక్లా, పవన్ఖేరా, యశోమతి ఠాకూర్, దీపేందర్ సింగ్ హుడా, ఫూలోదేవి, లాల్జీదేశాయ్, తారిఖ్ అన్వర్, మీరా కుమార్, నెట్టా డిసౌజా, అల్కా లాంబా, బీకే హరిప్రసాద్, మాణిక్యం ఠాగూర్, ఇబోబిసింగ్, ప్రతిభా సింగ్, మనీశ్ తివారీ, గౌరవ్ గొగోయ్, భక్తచరణ్దాస్, సుప్రియా షినాటె, దిగ్విజయ్‌సింగ్, కుమారి షెల్జా తదితరులు ఉన్నారు.

పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు సోనియా, రాహుల్, ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు అశోక్ గెహ్లాట్, సిద్ధరామయ్య, భూపేశ్ భఘేల్, మరికొందరు నేతలు శనివారం రానున్నారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. సీడబ్ల్యూసీ, విజయభేరి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కాంగ్రెస్ జాతీయ నేతలకు శంషాబాద్ ఎయిర్పోర్టులో పీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు.

**బహిరంగ సభ.. నియోజకవర్గ పర్యటనలు**

సీడబ్ల్యూసీ సమావేశాలు ముగిశాక 17న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో కాంగ్రెస్ 'విజయభేరి' బహిరంగ సభ జరగనుంది. సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గేలతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు ఈ సభలో పాల్గొననున్నారు. ఆ సభా వేదికపై నుంచి కాంగ్రెస్ ఎన్నికల హామీలుగా గ్యారంటీ కార్డు స్కీంలను సోనియాగాంధీ ప్రకటించనున్నారు. ఇక ఈ నెల 18న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు జాతీయ స్థాయి నేతలు వెళ్లి.. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు.

**బొట్టు పెట్టి.. మంగళ హారతి పట్టి..**

సీడబ్ల్యూసీ, విజయభేరి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కాంగ్రెస్ జాతీయ నేతలకు టీపీసీసీ ఘనంగా స్వాగతం పలికింది. కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ఇతర నేతలకు శంషాబాద్ ఎయిర్పోర్టులో టీపీసీసీ చీఫ్ రేవంత్రెడ్డి, సీఎల్పీ నేత భట్టి తదితరులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి జాతీయ నేతలు తాజ్ కృష్ణా హోటల్కు చేరుకోగా.. మహిళా నేత కత్తి కార్తీకగౌడ్ వారందరికి బొట్టు పెట్టి, మంగళ హారతి ఇచ్చి ఆహ్వానించారు.



## కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి తుమ్మల.. ముహూర్తం ఖరారు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేరికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు తుమ్మలతో కాంగ్రెస్ ముఖ్యనేతలు శుక్రవారం భేటీ అయ్యారు. హైదరాబాద్లోని మాదాపూర్లో తుమ్మల నివాసానికి ఏఐసీసీ ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ కో.చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోహిన్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వెళ్లి మంతనాలు సాగించారు. ఈ సందర్భంగా తుమ్మలను ఠాక్రే పార్టీలోకి ఆహ్వానించారు. తుక్కుగూడ విజయభేరీ సభలో పార్టీలో చేరాలని సూచించారు. కాగా ఇప్పటికే బీఆర్ఎస్పై అసంతృప్తిని వెళ్లగక్కుతున్న తుమ్మల ఇక రేపో మాపో కాంగ్రెస్లో చేరడం ఖాయం అనిపిస్తోంది. నేడు తాజ్ కృష్ణా హోటల్లో జరగనున్న సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ సమక్షంలో తుమ్మల కాంగ్రెస్ కండువా కప్పుకొనున్నట్లు సమాచారం. దీంతో పాటు పలు అంశాలపై కాంగ్రెస్ నేతలు తుమ్మలతో చర్చించినట్లు తెలుస్తుంది. మరోవైపు కాంగ్రెస్లో జిట్టా బాలకృష్ణారెడ్డి, యొన్నం శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు.

## దేశంలోనే తెలంగాణ సరికొత్త రికార్డు

(మొదటిపేజీ తరువాయి)

సుదినం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి రావాలని సిఎం కెసిఆర్ మార్గనిర్దేశంలో ఇంత గొప్ప విజయాన్ని సాధించామని చెప్పారు. గత సంవత్సరం 8 కాలేజీలు ప్రారంభించి తెలంగాణ కొత్త రికార్డు సృష్టించిందని, ఈ సంవత్సరం మన రికార్డును మనమే అధిగమించామని పేర్కొన్నారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో అందుబాటులోకి వచ్చిన ఎంబిబిఎస్ సీట్లలో తెలంగాణ వాటా 43 శాతం అని, ఇది గొప్ప రికార్డు అని తెలిపారు. దేశంలోని మిగితా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి 57 శాతం సీట్లు మాత్రమే అందుబాటులోకి తెచ్చాయని తెలిపారు.

# పాలమూరు కల సాకారం



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): పాలమూరు ప్రజల దశాబ్దాల కల సాకారం కాబోతున్నది. బీడువారిన పొలాలను, తడారిన పల్లె గొంతులను సైతం కృష్ణమ్మ తడుపబోతున్నది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభానికి రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేడు ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే కృష్ణా జలాలకు పూజలు చేయనున్నారు. ఈ సందర్భంగా అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాటు పూర్తి చేశారు. పర్యటన నేపథ్యంలో కలెక్టర్ ఉదయ్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం కొల్లాపూర్లోని సింగోటం కూడలి వద్ద జరగనున్న సభాస్థలి దగ్గర అందరూ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత భారీ ప్రాజెక్టు అయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు సెప్టెంబర్ 16న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారని, మధ్యాహ్నం నార్లపూర్ వద్ద ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం వద్ద కంప్యూటర్ ద్వారా స్విచ్ ఆన్ చేసి అనంతరం ఇంటెక్ వద్ద కృష్ణా జలాలకు పూజలు నిర్వహిస్తారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని అన్ని గ్రామ పంచాయతీలకు కలశాల ద్వారా కృష్ణ జలాన్ని ఎంపీడీఓల ద్వారా పంచాయతీ సెక్రెటరీలు, సర్పంచులకు అందించడం జరుగుతుందన్నారు. కలశాల్లో ఇచ్చిన జలాలతో గ్రామాల్లోని దేవతల కాళ్లు కడిగి అభిషేకం చేస్తారని తెలిపారు. అనంతరం సింగోటం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. సభా స్థలం వద్ద ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సంబంధించి భారీ స్క్రీన్లపై ప్రసారం చేయనున్నట్లు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి బస్సు ద్వారా వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. తాగునీరు, కూర్చోడానికి కుర్చీలు, మొబైల్ మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింద న్నారు. బస్సులకు, వీఐపీలకు వేర్వేరుగా రూట్ల వారీగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దానితో పాటు ఏ రూట్ బస్సు ఎక్కడ పార్కింగ్ చేయాలి అందుకు సంబంధించిన సైన్ బోర్డులు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. బందోబస్తు అదేవిధంగా మొబైల్ ఎల్ఈడీ తెరలు సైతం ఏర్పాటు చేసి పార్కింగ్ స్థలాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల కోసం శ్రమించిన సిబ్బంది, కార్మికులను కలెక్టర్ అభినందించారు.

# దేశానికే దిక్సూచిగా తెలంగాణ వైద్య, ఆరోగ్యం



(మొదటిపేజీ తరువాయి)

కాలేజీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిరిసిల్ల మెడికల్ కాలేజీ నుండి రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు హాజరయ్యారు. అనంతరం సిఎం మెడికల్ కాలేజీలను ప్రారంభించి, ప్రసంగం ఇచ్చిన అనంతరం మంత్రి మెడికల్ కాలేజీల అధ్యాపకులు, వైద్య విద్యార్థులతో మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పాటైన వెంటనే ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఏటా 10 వేల మంది విద్యార్థులు వైద్య, విద్య పూర్తి చేసుకుని డాక్టర్‌లుగా బయటకు వస్తున్నారని చెప్పారు. దేశంలో 33శాతం మంది వైద్య విద్యార్థులు ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వస్తున్నట్లు తెలిపారు. 1993లో బయాలజీ స్టూడెంట్‌గా ఉన్నప్పుడు ఎంసెట్ రాస్తే 1600 ర్యాంకు వచ్చిందని, అయినా మెడిసిన్ సీట్ రాలేదన్నారు. తన అమ్మకు డాక్టర్ కావాలని, నాన్నకు ఐఎఎస్ కావాలని ఉండేదన్నారు. ఆ రెండూ కాకుండా ప్రజాప్రతినిధి అయ్యాయని చెప్పారు. ఇప్పుడు 10 వేల ర్యాంకు వచ్చినా తెలంగాణలో మెడికల్ సీటు వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో 2009 సంవత్సరంలో డిగ్రీ కాలేజ్ పంచాయతీ ఏర్పాటు ఉండేది అన్నారు. సిరిసిల్లలో పెట్టాలని, వేములవాడలో పెట్టాలని డిమాండ్ వచ్చినప్పుడు ఈ రెండింటి మధ్యలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చాక మెడికల్ కళాశాల, నర్సింగ్ కాలేజ్, జేఎన్టీయూ, వ్యవసాయ కళాశాలతో పాటు ఆక్వా హబ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీలో చేరిన విద్యార్థులు 6 నెలలు ఏమైనా చిన్న ఇబ్బందులు ఉన్న సహకరించాలని చెప్పారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. వైద్యులు ప్రజల ప్రాణాలు కాపాడే రక్షకులు అని కొనియాడారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే ప్రజలు దేవుళ్ళతో పాటు వైద్యులను కూడా మొక్కుతారన్నారు. అంతటి పవిత్రమైన వృత్తి వైద్యులదన్నారు. వైద్య వృత్తిలో రాణిస్తూ తెలంగాణకు దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ-చక్రపాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్‌లు ఎన్ ఖీమ్యా నాయక్, గౌతమ్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పొలాలకు నీళ్లు.. ప్రతిపక్షాలకు కన్నీళ్లు!

**ధాన్యం ఉత్పత్తి నుంచి డాక్టర్ల దాకా తెలంగాణదే అగ్రస్థానం**

**సిరిసిల్ల మెడికల్ కాలేజీ వద్ద కార్యక్రమంలో మంత్రి కేటీఆర్**

**కేంద్రం పగబట్టినా.. రాష్ట్ర సొంత నిధులతో కాలేజీల ఏర్పాటు**

**తెలంగాణను మళ్లీ ఢిల్లీ చేతుల్లో పెట్టాలని కాంగ్రెస్, బీజేపీ చూస్తున్నాయని ఫైర్**

రాజన్న సిరిసిల్ల : తెలంగాణను మళ్లీ ఢిల్లీ చేతుల్లో పెట్టాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చూస్తున్నాయని.. రాష్ట్రంలో పొలాలకు నీళ్లు అందుతుంటే, ప్రతిపక్షాలకు కళ్లమంటతో కన్నీళ్లు వస్తున్నాయని మంత్రి కె.తారకరామారావు మండిపడ్డారు. గత 65 ఏళ్లలో కాంగ్రెస్ వాళ్లు చేయని ఎన్నో పనులు తాము తొమ్మిదేళ్లలో చేశామని.. ధాన్యం ఉత్పత్తిలోనే కాదు డాక్టర్లను తయారు చేయడంలోనూ తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం శివార్లలోని పెద్దూరు వద్ద మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం సిరిసిల్లలోని అంబేడ్కర్ కూడలిలో నిర్వహించిన కృతజ్ఞతా ర్యాలీలో మాట్లాడారు. తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలోనే కాదు.. డాక్టర్లను తయారు చేయడంలోనూ అగ్రస్థానంలో ఉంది. 2014కు ముందు తెలంగాణలో ఐదే మెడికల్ కాలేజీలుంటే.. ఇప్పుడు 21 ఉన్నాయి. మరో ఎనిమిది ఏర్పాటు కానున్నాయి. అన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నవే. అదే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే.. తెలంగాణకు మాత్రం ఒక్కటీ ఇవ్వలేదు. ఇలా తెలంగాణపై కేంద్రం పగబట్టినా.. రాష్ట్ర సొంత నిధులతో సీఎం కేసీఆర్ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు అని కేటీఆర్ చెప్పారు.

## ఇంజనీర్లకు సన్మానం




హుస్నాబాద్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): స్వర్గీయ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ రేణుక హుస్నాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ రాజ్ ఏ.ఈ.స్నేహ, మున్సిపల్ ఇంజనీర్ సాయి ప్రణీతలను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తక్కళ్ళపల్లి రాజ్‌గోపాల్‌రావు, కార్యదర్శి చిట్టి గోపాల్ రెడ్డి, కోశాధికారి కాయిత నారాయణరెడ్డిలు స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియాడారు. సెప్టెంబర్ 15 దేశవ్యాప్తంగా ఇంజనీర్స్‌డేను ఘనంగా జరుపుకుంటారని వారు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను నిర్మించిందే మోక్షం గుండం విశ్వేశ్వరయ్య అని వారు అన్నారు. ఆయన చేసిన సేవలకు భారత ప్రభుత్వం 1955లో భారతరత్న అవార్డును ఆయనకు ప్రధానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి, పెరుక రాజమల్లయ్య, మంచాల రవీంధర్, చిట్టి దేవేందర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నర్సింహారావు, రమణ, తదితరులున్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సాయికుమార్



తొగుట, సెప్టెంబర్ 15, మనం న్యూస్: తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ శివారులో శుక్రవారం గ్రామానికి చెందిన మోహిన్ దౌల్తాబాద్ గ్రామానికి చెందిన నాగారాజు మోటార్ సైకిళ్ల ఎదురెదురుగా ఢీ కొనగా బైక్ నడుపుతున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో అటు వైపుగా వెళ్తున్న తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమా ర్ చికిత్స నిమిత్తం అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సమయానికి అం బులెన్స్ రాకపోవడంతో క్షతగాత్రుడు నాగరాజు పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో తన వాహనంలో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రమాద బాధితుడు నాగరాజుకు చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్య క్తిని మానవతా దృక్పథంతో సంఘటనా స్థలం నుండి ఆసుపత్రికి తరలించిన సాయికుమార్‌ను మండల ప్రజాప్రతినిధులు, నాయకు లు, ప్రెస్‌క్లబ్ సభ్యులు అభినందించారు.

## రేపు పదివేల మట్టి గణపతుల పంపిణీ

- అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: పర్యావరణాన్ని కాపాడడంలో భాగంగా తమవంతుగా సిద్దిపేటలో పదివేల మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నామని అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి అన్నారు. తొమ్మిది సంవత్సరాలన ఉండి సిద్దిపేటలో మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, సిద్దిపేటను స్ఫూర్తిగా తీసుకొని ఈ సంతవ్సరం జిహెచ్‌ఎంసి లక్ష మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తుందన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు మాట్లాడారు. రానున్న వినాయక చవితి సందర్భంగా సిద్దిపేటలో ఈనెల 17న ఆదివారం పదివేల మట్టి వినాయక విగ్రహాలను మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సిద్దిపేట వెంకటేశ్వర ఆలయం ఎదుట ఈ విగ్రహాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలు హాజరుకానున్ను తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు పూజించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారిమవుతామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు నేతి కైలాసం, కుమ్మరికుంట రమేష్, గోపిశెట్టి శరభయ్య, నందిని శ్రీనివాస్, పోశెట్టి శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఐని సన్మానించిన సర్పంచ్ బొడ్డు నర్సింలు




తొగుట, సెప్టెంబర్ 15, మనం న్యూస్: తొగుట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన లింగంను చందాపూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు నర్సింలు పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ యాదగిరి, ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ పోచయ్య, లాయర్ అంజి యాదవ్, కిషన్, బాలులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని, రాబోయే వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన నాయకులకు ఎస్ఐ లింగం కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలస్యంగా ప్రారంభమైన సర్వసభ్య సమావేశం

- బిసిబంధులో అన్యాయం జరిగిందంటూ ప్రజాప్రతినిధుల ఆవేదన
- సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలి







మిరుదొడ్డి, సెప్టెంబర్ 15, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభం కావడం జరిగింది. సరైన సమయానికి ప్రజాప్రతినిధులు రాకపోవడంతో అధికారులు గంటల తరబడి నిరీక్షించారు. బిసిబంధులో తమకు అన్యాయం జరిగిందని ప్రజాప్రతినిధులు సమావేశానికి దూరంగా ఉండడంతో సర్వసభ్య సమావేశం ఆలస్యంగా ప్రారంభమైంది. బుజ్జగింపుల పర్వం మధ్య సమావేశం కొనసాగడం గమనార్హం. బిసిబంధు పంపిణీలో ఉమ్మడి మిరుదొడ్డి మండలంలో తమ గ్రామాలకు పూర్తిగా అన్యాయం జరిగిందని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆరోపించడంతో ఎంపిపి గజ్జల సాయిలు ప్రజాప్రతినిధులతో సుమారు రెండు గంటల పాటు చర్చలు జరిపారు. ప్రతి గ్రామానికి బిసిబంధు వచ్చే విధంగా ఎంపి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇవ్వడంతో ప్రజాప్రతినిధులు సర్వసభ్యసమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, నీటి సమస్యలపై ప్రజాప్రతినిదులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. మిరుదొడ్డిలో నెలకొన్న సమస్యలపై ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు ఎంపిపి గజ్జెల సాయిలుకు వినతిపత్రం అందించారు. అనంతరం వైస్ ఎంపిపి పోలీస్ రాజులు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు శాలువా కప్పి కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి లక్ష్మిలింగం, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ గడ్డపై కమలం వికసించాలి

- ఎలక్షన్ టైమ్‌లో వచ్చేటోళ్లను నమ్మొద్దు
- ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి
- బీజేపీ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి



హుస్నాబాద్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ నాయకులందరి ఒక్కటైతే హుస్నాబాద్ గడ్డ పై కమలం వికసించాల్సిందేనని బీజేపీ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి అన్నారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంతో కాషాయ తీర్థం పుచ్చుకొని శుక్రవారం తొలిసారి హుస్నాబాద్‌కు రావడంతో బీజేపీ నాయకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. బంజేరుపల్లి స్టేజీ నుండి ఆర్టీసీ డిపో, గాంధీ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తాల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం మంజులారెడ్డి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం మంజులారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏవరికి ఏ కష్టమొచ్చిన నేను ముందుంటానని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని మార్పును కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. హుస్నాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయమని ఆమె స్పష్టం చేసారు. జిమ్మిక్కులెన్ని చేసినా బీజేపీ అభ్యర్థి విజయం తథ్యమని ఆమె జోస్యం చెప్పారు. కార్యకర్తలందరూ బీజేపీ గెలుపుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మోడీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి ఇంటికి తీసుకెళ్లాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. వీధి దీపాల నుండి సిసి రోడ్ల వరకు అన్నింటికి కేంద్ర ప్రభుత్వ నిధులేనని ఆమె తెలిపారు. బీజేపీ అభ్యర్థులెందరూ ఉన్న మేమంతా ఒక్కటేనని మా నినాదం దొరల గడీలను బద్దలు కొట్టడమేనని ఆమె పేర్కొన్నారు. ఆనంతరం మంజులారెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఆయా మండలాల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి, లక్ష్మీనారాయణ, చిరంజీవి, నాయకులు రవీందర్‌రెడ్డి, తదితరులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయద్దు
- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత



హుస్నాబాద్,సెప్టెంబర్ 15,(మనం న్యూస్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. సిడిఎంఏ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ మార్కెట్‌లో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలతో కలిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డిని తీసివేయడం జరిగిందన్నారు. డ్రైనేజ్ క్లీన్ చేయడం, ప్లాస్టిక్ కవర్లు వేరడం, రోడ్లను ఊడవడం, పిచ్చి మొక్కలను తొలగించడం , తొలగించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా డంప్‌యార్డుకు తరలించడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నేటి నుండి ఆక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, భాగ్యరెడ్డి, రత్నమాల, కో-ఆప్షన్ మెంబర్స్ శంకర్ రెడ్డి, ఆయూబ్, శ్రీలత, సానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్స్ శారద, వెంకటేశ్, మమత, భవాని, ఈ.వెంకటేశ్, జవాన్లు సారయ్య, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి నడుస్తాం

- సీట్ల కోసం పొత్తుల కోసం కమ్యూనిస్టు పార్టీ పని చేయదు
- సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: రజాకార్ల రైతాంగ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తుందని సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని శివమ్స్ గార్డెన్‌లో నిర్వహించిన వీర తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటం అమరవీరుల సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నుండి 17 వరకు చాకలి ఐలమ్మ వర్ధంతి, తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో రైతాంగ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. సిపియం, సిపిఐలలో నెహ్రూ ప్రభుత్వం వల్లే చీలికలు జరిగాయన్నారు. హిందూ, ముస్లింల మధ్యలో చిచ్చుపెట్టడానికి బీజేపి పార్టీ ప్రయత్నిస్తుందన్నారు. ముస్లిం మైనార్టీలను పడగొట్టడమే లక్ష్యంగా బీజేపి పార్టీ ప్రయత్నిస్తుందన్నారు. బీజేపి సిద్ధాంత గ్రంథాలలో దేశం బాగుండాలంటే ముస్లింలు, క్రిస్టియన్‌లను, కమ్యూనిస్టులను చంపేయాలని ఉందా అని ప్రశ్నించారు. బీజేపి ఇందుకోసమే కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపి పార్టీని ఓడగొట్టడం కోసమే టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామన్నారు. కమ్యూనిస్టులతోనే మునుగోడు ఎన్నికల్లో బీజేపి ఓడిపోయిందని కేసీఆరే చెప్పారన్నారు. బీజేపిని అణగదొక్కడమే సిపియం పార్టీ లక్ష్యమని, సీటు కోసం పొత్తు కోసం కమ్యూనిస్టు పార్టీ ఉండదని భవిష్యత్తులో బీజేపి వ్యతిరేక శక్తులతో పార్టీ కలిసి పని చేస్తుందన్నారు. ముస్లింల ఓట్లు పడకపోతే బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందన్నారు. కవితకు మళ్లీ ఈడి నోటీసులు వచ్చిన సంగతి గుర్తు చేశారు. ఈటీ నోటీసులు రావడం వెనుక ఆంతర్యమేమిటో బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు చెప్పాలన్నారు. అధికారంలోకి రాగానే దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వస్తే భూములు పేదలకు పంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల స్వామి, సిపియం జిల్లా నాయకులు శశిధర్, కళావతి, రవి కుమార్, భాస్కర్, ఎల్లయ్య, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే
- జెడ్పి చైర్‌పర్సన్ రోజాశర్మ



మిరుదొడ్డి, సెప్టెంబర్ 15, మనం న్యూస్: విద్యార్థులు చదువు, క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. గురువారం రాత్రి అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడంతో క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల పట్ల ఆసక్తి చూపేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులను ఒక ఉన్నత దశకు తీసుకువచ్చేందుకు కృషి చేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, ఎంపిటిసి ఉమా రాణి బాలా గౌడ్, తెరాస జిల్లా నాయకులు లింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ఎంసి ఛైర్మన్ నర్సింలు తోపాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- సంఘీభావం తెలిపిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



దౌల్తాబాద్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల నుండి కర్షకుల వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలంలోని అంగన్‌వాడి టీచర్లు నిరవధిక సమ్మె ఐదవ రోజు చేరుకుంది ఈ సందర్భంగా శుక్రవారం వారికి సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన ఆమట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లు గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన పనులను చేస్తున్న అంగన్‌వాడి టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. వారికి కనీస వేతనాలు చెల్లించాలని, అంగన్‌వాడి టీచర్లు చాలీ చాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. అదేవిధంగా టీచర్లకు శాశ్వత ఉద్యోగం కల్పించి జీతాలను పెంచాలని తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందించారు.

### గాయపడిన వ్యక్తికి పరామర్శ

దౌల్తాబాద్ మండల పరిధిలోని గువ్వలేగి గ్రామంలో కాశ బోయిన రవి రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో వారిని శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రవితో మాట్లాడి మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. వైద్య అవసరాల ని మిత్తం అవసరమైతే తన దృష్టికి తీసుకువస్తే తగిన సాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, భద్రయ్య, దశరథరెడ్డి స్వామి, సంప త్‌రెడ్డి, ఎర్రయ్య, అంగన్వాడి టచర్ల యూనియన్ అధ్యక్షురాలు లక్ష్మి, అం గన్‌వాడి టీచర్లు, శ్యామల, ఉమర్ సుల్తానా, సునీత, అనితతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు అందించాలి

- పోరాట యోధులకు పెన్షన్ ఇవ్వాలి
- సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాలల్లో చేర్చాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై పోరాట యోధుల స్మృతి వనాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆయన కోరారు. ఆనాటి పోరాట యోధులను గుర్తించి పెన్షన్ అమలు చేయలని ఆయన డిమాండ్ చేసారు. లేని పక్షంలో తెలంగాణ మొత్తం కేసీఆర్‌పై తిరుగబడుతుందని ఆయన హెచ్చరించారు. పోరాట యోధులతో సాధించుకున్న తెలంగాణాలో అమరవీరులను కేసీఆర్ మరిచిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలే కేసీఆర్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఆనంతరం సిపిఐ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహిస్తూ మహ్మదాపూర్ వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు గడిపే మల్లేశ్, కొయ్యడ సృజన్‌కుమార్, జేరిపోతుల జనార్ధన్, యెడల వనేశ్, ఆయా మండలాల సిపిఐ నాయకులు కార్యకర్తలు, తదితరులున్నారు.

# రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య విప్లవం

- వైద్యుల తయారీ కర్మాగారంగా తెలంగాణ రాష్ట్రం
- రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 85 శాతం సీట్లు స్థానికులకే
- రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 5 మెడికల్ కాలేజీలు... ఇప్పుడు జిల్లాకో మెడికల్ కాలేజీ
- ఇవ్వాళ ఉమ్మడి జిల్లాలోనే ఐదు మెడికల్ కాలేజీలు, హాస్పిటల్స్
- మెడికల్ హబ్‌గా వరంగల్ ఉమ్మడి జిల్లా
- వర్చువల్‌గా ఒకేసారి 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన కెసిఆర్

జనగామ, సెప్టెంబర్ 15, మనం ప్రతినిధి : తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య విప్లవం సంభవిస్తున్నదని వైద్యుల తయారీ కర్మాగారంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వరంగల్ ఉమ్మడి జిల్లా కేంద్రంలోని ఎంజిఎం హాస్పిటల్ ని అభివద్ధి పరచుకున్నామని, వరంగల్‌లోనే రూ 11 కోట్లతో అంతర్జాతీయ స్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని సిద్ధం చేసుకుంటున్నామని, వరంగల్ ని మెడికల్ హబ్ గా మార్చుకుంటున్నామని, జనగామ జిల్లాను ఊహించలేకపోయామని ఇవ్వాళ జనగామకు మెడికల్ కాలేజీ, అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రావడం ఆనందంగా ఉందని ఒక వైద్య ఆరోగ్య రంగంలోనే ఇంత అభివద్ధి జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నా



రు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 9 మెడికల్ కాలేజీలను ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ఉదయం 12 గంటల 36 నిమిషాలకు ప్రారంభించారు. జనగామ మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మంత్రితోపాటు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జమున, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ సుహాసిని, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతకుముందు మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కలిసి జనగామ ప్రధాన కూడలి నుంచి చంపక్ హిల్స్ వరకు 7 కి.మీ. మేర భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఎం మెడికల్ కాలేజీలు ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో మంత్రి మమేకం అయ్యారు. కాలేజీ స్థితిగతులు, చదువులు, ప్రారంభం సందర్భంగా సీఎం సందేశం ఎలా ఉందంటూ ప్రశ్నించారు. ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,



ఉన్నతంగా ఎదిగి అంతర్జాతీయస్థాయిలో రాణించి, ఈ ప్రాంతానికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి ఆకాంక్షించారు. గొప్ప అవకాశం కల్పించిన సీఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. మంత్రి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి అనుభవాలు, అనుభూతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు వచ్చిన అవకాశం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పరిస్థితులను గుర్తుకు తెస్తూ, ఇప్పుడున్న అవకాశాలను, సీఎం కెసిఆర్ కల్పిస్తున్న సదుపాయాలను అభినందించారు. ఆనంతరం బహిరంగ సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, గతంలో మెడిసిన్ చదవాలంటే పక్క రాష్ట్రాలకు పోయేదని . డోనేషన్లు, ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడి ఆస్తులు అమ్ముకునేని ఇంతా చేస్తే, మన రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేదని ఇవ్వాళ తెలంగాణలోని ఒక్క వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే 5 మెడికల్ కాలేజీలు ఏర్పడ్డాయిని దీంతోపాటు 5 పెద్ద దవాఖానాలు వచ్చాయని, రాష్ట్రంలో 26 కాలేజీలు ఏర్పడ్డాయిని అన్నారు. తెలంగాణ రాష్ట్రం డాక్టర్ తయారీ కర్మాగారంగా మారుతున్నదని, ఏడాదికి 10 వేల మంది డాక్టర్లను తయారు చేసే స్థాయికి చేరిందని అన్నారు. ఇంతేగాక, రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 85 శాతం సీట్లు స్థానికులకే లభించే విధంగా రాష్ట్రం నిర్ణయం తీసుకుందని అన్నారు.

### మెడికల్ హబ్ గా వరంగల్ ఉమ్మడి జిల్లా కేంద్రం...

వరంగల్ కేంద్రం మెడికల్ హబ్‌గా మారుతున్నదని ఎంజిఎం, ఎస్ఎస్‌జివై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు తోడుగా కొత్తగా వరంగల్ లో రూ.11 వందల కోట్లతో అంతర్జాతీయ స్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నాం అని తెలిపారు. దీంతో ఇక ఎలాంటి రోగానికైనా మన దగ్గరే ఉచితంగా అంతర్జాతీయ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి వివరించారు.

### వైద్య రంగం రాష్ట్రంలో 3 వ స్థానంలో జనగామ...

దేశంలో వైద్య రంగంలో మన తెలంగాణ రాష్ట్రం ఇవ్వాళ 3 వ స్థానంలో నిలిచిందని, అలాగే జనగామ జిల్లా రాష్ట్రంలో 3 వ స్థానంలో ఉందని ఇదంతా ఇక్కడ బాగా పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది ఘనత ఇక ఇక్కడ జనగామలో సీట్లు వచ్చిన విద్యార్థులు బాగా



చదువుకోవాలని వైద్యులుగా మన జిల్లాకు, రాష్ట్రానికి అంతర్జాతీయ కీర్తిని తేవాలి అని మంత్రి ఎర్రబెల్లి ఆకాంక్షించారు.

### కాంగ్రెస్ మొండి చేయి ఇస్తే, మన చెవిలో బిజెపి పువ్వు పెట్టింది ...

రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ఒక విజన్ తో పని చేస్తుంటే, ఆ రెండు పార్టీలు డి-విజన్ (విభజించు..పాలించు) తో పని చేశాయన్నారు. కాంగ్రెస్ హయాంలో మెడికల్ కాలేజీలు కొత్తగా రాలేదు. వారికి అధికారం చెలాయించడంతోనే సరిపోయింది. ప్రజలకు చేసిందేమీ లేదని ఈ మధ్య కర్ణాటకలో వచ్చిన కొద్దిపాటి ఊపుతో లేచి లేచి ఎగురుతున్నారని మొన్నామధ్య రేవంత్ రెడ్డి, 3 గంటల కరెంటు చాలని చెప్పడంతో మళ్ళీ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని ఎద్దేవా చేశారు. ఇక బిజెపి పార్టీ, ప్రభుత్వం మన రాష్ట్రం చెవిలో పువ్వు పెట్టిందని ఎగతాళి చేశారు. మొన్నామధ్య 150 మెడికల్ కాలేజీలను దేశవ్యాప్తంగా ఇచ్చి, తెలంగాణకు ఒక్క కాలేజీని కూడా ఇవ్వలేదన్నారు. ఇంత నీచంగా బిజెపి పద్ధతి ఉందని తెలిపారు. కానీ సీఎం కెసిఆర్ మాత్రం రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ చేస్తున్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య విప్లవం తెస్తున్నారని తెలిపారు. హాస్పిటల్స్, పడకలు, వైద్య సదుపాయాలు పెంచుతూ, వైద్యులు, సిబ్బందిని నియమిస్తూ, రాష్ట్రంలో వైద్య పరంగా ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నారని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు తెలివిగా, సంతోషంగా, హాయిగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ హయాంలో వైద్య పరంగా జరిగిన, జరుగుతున్న అభివద్ధిని వివరించారు. ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చిందని, ఎక్కడికక్కడ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, వైద్య పరికరాలు, సిబ్బందిని పెంచడం వల్ల, ప్రతి సమస్యకూ



హైదరాబాద్ కుపోయే పరిస్థితి పోతోందన్నారు. అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీ కూడా నిరోధించబడిందని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయండి

- ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పైడాకుల అశోక్



వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : ఈనెల 17 వ తేదీన హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణను ఇచ్చిన తల్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ర్గే ముఖ్య అతిథులుగా హాజరయ్యే ఈ విజయ భేరి సభకు భారీ ఎత్తున జన సమీకరణ జరపాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల గురించి నాయకులు కార్యకర్తలు ఆయన చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చిదెం మోహన్ రావు, మన్యం సునీల్, చిడం సాంబశివరావు, సయ్యద్ హుస్సేన్, గార్లపాటి రవి, చిట్టెం శ్రీనివాసరావు, శ్రీరాముల రమేష్ బాబు, చిట్టెం సాయి పాల్గొన్నారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




వాజేడు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : వాజేడు మండలం పరిదిలోగల ఇప్పగూడెం గ్రామంలో కాపెడ్ స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబీరంలో గ్రామ ప్రజలకు సుమారు వందమందికి మెడికల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వాజేడు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మధుకర్ సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిదంగా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లుర్ద్ రాజుగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి , ఏఎన్ఎం నాగేంద్రకుమారి శేఖర్ సంస్థ మండల కోఆర్డినేటర్ కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్, సరూప, రమాదేవి, భాస్కర్ ప్రసాద్, ఉష, ఇందిరా, ప్రశాంత్, సుజల పాల్గొన్నారు

## బాలసాని కృషితో మండల అభివృద్ధికి నిధులు కేటాయింపు



వాజేడు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కృషితో మండలంలోని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కొరకు కోటి 50 లక్షల రూపాయలు ఎస్‌డిఎఫ్ గ్రాంట్ నుండి సీఎం కేసీఆర్ బడ్జెట్ మంజూరు చేశారని బిఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు పెనుమల్ల రామకష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్లో శుక్రవారం నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బాలసానికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి చెన్న మల్లయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గొంది రమణ రావు, పేరూరు ఎంపీటీసీ గుడివాడ చంద్రశేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ పాయం శంకర్ దయాల్, బిఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, తల్లడి వెంకటేశ్వర్లు, తంగేళ్లపల్లి రామకష్ణ, చిరుమర్తి శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లికార్జున్ పాల్గొన్నారు

## సోనియమ్మ తెలంగాణ ఇచ్చిన దేవత

- జంగిటి విద్యానాథ్



బచ్చన్నపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టి తలపెట్టిన విజయ భేరి సభను జయప్రదం చేసి బిఆర్ఎస్, బిజెపిలకు దడ పుట్టించాలని ఆ పార్టి జనగామ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ కార్యకర్తలను, అభిమానులను ఉత్తేజపరచారు. శుక్రవారం వారు బచ్చన్నపేట మండల కేంద్రం లో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం తు క్కుగూడాలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టి తలపెట్టిన విజయభేరి సభకు మండలం నుండి కార్యకర్తలు, అభిమానులు అధి క సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సభకు తెలంగాణ ఇచ్చిన సీని యగాంధి విచ్చేసి పార్టి ప్రవేశ పెట్టె 5 పథకాలను ప్రకటించబోతు న్నారని అన్నారు. పార్టీలో అంతర్గత పోరు అని అజెండాగా చెప్పుకునే ప్రతిపక్ష నాయకులకు మనమంతా కాంగ్రెస్ పార్టి గూటి పక్షులమని యెలుగెత్తుదామని అన్నారు. జనగామ కు అదిష్టానం ఎవరిని ప్రకటించిన పార్టి గెలుపుకు అందరం కషి చేద్దామని అన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పోల్యుషన్ కంట్రోల్ బోర్డు అధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేసి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే, మునిసిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు.

## కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు ప్రతిపక్ష పార్టీల్లో వణుకు పుట్టిస్తున్నది

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష పార్టీల్లో వణుకు పుట్టిస్తున్నది. ప్రతిపక్షాలు విమర్శించే స్థాయి లేకుండా తెలంగాణలో అభివద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలంలోని లోహిత గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో నాలుగు కోట్ల ఎనభై లక్షలతో లోహిత నుండి గోపనపల్లి వరకు నూతన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఏడాది మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 166 మంది రైతులకు గాను 15 లక్షల పైగా విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి



వర్ధన్నపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : వర్ధన్నపేట మండలంలోని రామవరం గ్రామం నుండి చేరిపల్లి కుటుంబ సభ్యులు 50 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో చెరిపల్లి సోమయ్య, చేరిపల్లి అశోక్, చెరిపల్లి పెంటయ్య, చెరిపల్లి వెంకటయ్య, నర్సయ్య, సత్యం, కష్ణ, బయ్యన్న, ఎలీయా, కొమురయ్య, మొగిలి, ఎల్లయ్య, రాములు వీరితో పాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ ఫామ్‌హౌస్ నుండి డైరెక్ట్‌గా జైలుకే

- పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య

వరంగల్, సెప్టెంబర్ 15, మనం బ్యూరో : తెలంగాణలో కాంగ్రెస్ ఈ నెల 16, 17 తేదీలో నిర్వహించే సమావేశం దేశ, రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా మారనున్నది అని, ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావం పురించబోతున్నాం అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి లక్ష్మయ్య మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్నాయి రాజకీయాలు చేయాలి ప్రజలకోసం, ప్రజా సంక్షేమం కోసం, అభివద్ధి కోసం ప్రజాస్వామ్యం కోసం, రాజ్యాంగం కోసం 2014 నుండి రాజకీయ పార్టీలు రాజకీయంలాగా చేస్తూ బ్రిటిష్ వాళ్ళలాగా దోచుకోపోవడం బెదిరించడం, ఆధిపత్యం చేయడం లాంటి కోణంలో పరిపాలిస్తున్నాయి, రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిందుకు ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై గళం విప్పేందుకే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర చేపట్టారు. పేదరికం, నిరుద్యోగ రేటు తీవ్ర స్థాయిలో చేరాయి. మేకిన్ ఇండియా, హర్ ఘర్ జల్, ఆత్మనిర్భర్, భారత్ లాంటి మోడీ మాటలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి. మోడీ 2014 లో ఏవిధంగా వచ్చిందు 15 లక్షలు ఇస్తానని అన్నాడు, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అన్నాడు నల్ల ధనం రూపు మాపుతానని అన్నాడు. ఉద్యోగాలు కల్పించిండా ? 15 లక్షలు ఇచ్చిండా ? 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిండా, 89 లక్షల ఉద్యోగాలు ఇస్తానని దేశంలోని అన్ని మీడియా మధ్యమాలల్లో ప్రాంతీయ భాషల్లో అడ్వర్టైజ్ ఇచ్చిండు వారికి ఇచ్చే ఒక నెల జీతం సంవత్సరం జీతం ప్రచారానికి ఖర్చు పెట్టింది మోడీ. కేవలం ప్రచారా ఆర్భాటం తప్ప ఏమి లేదు ప్రచారంతో పబ్బం గడుపుతున్నాడు. 2014 లో 14 వేల కోట్లు స్విస్ బ్యాంకులో ఉన్నాయి, 2022 చివరి వరకు 8 ఇండ్లల్లో 31 వేల 700 కోట్లు ఉన్నాయి. మరి మీకెవరికైనా 15 లక్షలు ఇచ్చిండా ? 2014 నుండి కేసిఆర్ పెట్టిన పబ్లిక్ మీటింగ్‌లో తెలంగాణ కేసిఆర్ తీసుకొచ్చిన అని చెప్పిండా ? ఇద్దరు ఎంపిలతో తెలంగాణా వస్తుందా ? ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్న బిజెపి తెలంగాణా రాష్ట్రము ఇవ్వలేక పోయింది. మరి నేను కొట్లాడి తెలంగాణా తీసుకు వచ్చిన అని ఎట్లా అంటున్నావు ? కేవలం రాజకీయ లబ్ది పొందడం కోసమే కేసిఆర్ ఆడుతున్న డ్రామా. రాబోయే రోజులలో



కెసిఆర్ ఎర్రబెల్లి ఫామ్ హౌస్ నుండి డైరెక్ట్‌గా చర్లపల్లి జైలుకే పంపిస్తామని అన్నారు. రాజకీయ లబ్ధి గురించే సెప్టెంబర్ 17 న బిజెపి మరియు టిఆర్ఎస్ వాడుకుంటున్నాయని అన్నారు. అదేవిధంగా కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన నీళ్లను వధాగా గోదావరి లకు వదిలాడు తప్ప ఒక ఎకరానికి కూడా నీళ్లు అందించలేదు కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు మీద వేల కోట్లు దోచుకున్నాడు కేసిఆర్. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు మీ నైనా కెసిఆర్‌ను చర్చకు రమ్మన్న పారిపోతున్నారు తప్ప చర్చకు రావడం లేదు, బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకటే గూటికి చెందినవే. కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సమావేశాల దృష్టి మరల్చడానికే కవితకు ఈడి నోటీసులు ఇచ్చారు. ఇప్పటికి మూడు సార్లు కవితకు ఈడి నోటీసులు పంపితే మరి ఎందుకు అరెస్ట్ చేయలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణా ఆస్తులను దోచుకున్న కేసిఆర్, కేసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెడుతాం ఇది ప్రజాశిక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి మాజీ కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ నసీం జాహన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా ఏఐయుఈడబ్ల్యూసి అధ్యక్షురాలు గుంటి స్వప్న, ఎస్‌టి సెల్ జిల్లా అద్యక్షులు బాలు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, మహమ్మద్ సమద్ బొంత సారంగం, నాగపురి లలిత, కె ప్రభావతి, డివిజన్ అద్యక్షులు నాగపురి దయాకర్, మహమ్మద్ జాఫర్, బి శ్రీధర్ యాదవ్, శివాజీ, సైండ్ల శ్రీకాంత్, ఎస్ కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ, జి సంగీత్, వల్లపు రమేష్, షేక్ అజ్గర్, కొండా నాగరాజు, దోపతి రవి, కొండుక ప్రదీప్ కుమార్, తాళ్ళపల్లి సుధాకర్, రవి కిరణ్, నాయకులు మంద రాకేశ్, తడక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి బహిరంగ సభను జయప్రదం చేయాలి

- బెల్లంకొండ వెంకటేష్



బచ్చన్నపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రేపు జనగామలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టి మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎడబోయిన సాయి రెడ్డి మరియు ఆ నాటి పోరాట అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ దొరల రాచరిక పాలనకు వ్యతిరేకంగా దోపిడి పీడల నుండి వెట్టి చాకిరి విముక్తి కల్పించాలని ఆనాడు కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు నడిపారని అన్నారు. ఆ పోరాటంలో కమ్యూనిస్టులు 4 వేల మంది ప్రాణతార్పం చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని, అటువంటి మహత్తర పోరాట అమరవీరుల సంస్మరణ బహిరంగ సభ రేపు జనగామ జిల్లాలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో ఉంటుందన్నారు. ఈ సభను పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి బైరగోని బలరాములు, ఇమ్మడి బుచ్చిరెడ్డి, రామగల్ అశోక్, నాంపల్లి సిద్ధులు, ఏకం రెడ్డి గాల్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 5 మంది అభ్యర్థులకే పరీక్ష కేంద్రం ఏర్పాటు

- తాండూరులో టెట్ పేపర్ వన్‌కు 462 మంది అభ్యర్థుల హాజరు



తాండూరు సెప్టెంబర్ 15, మనం న్యూస్ : కేవలం ఐదుగురు అభ్యర్థుల కోసమే అధికారులు ఏకంగా ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష రాయాల్సిన అభ్యర్థుల సంఖ్య సరిపోయిందని మిగిలిన ఐదుగురికి ఓ ప్రత్యేక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇది విచిత్రంగా అనిపించిన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో శుక్రవారం రోజు జరుగుతున్న టెట్ పేపర్-వన్ పరీక్ష కోసం ఇలా ఓ ప్రత్యేక పరీక్ష కేంద్రాన్ని అధికారులు కేటాయించడం విశేషం డీఎస్సీ రాసేందుకు తప్పకుండా అభ్యర్థులు టెట్ ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధన ఉంది. శుక్రవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాల, సెయింట్ మార్క్స్ పాఠశాల తోపాటు న్యూనలంద పాఠశాలను కూడా పరీక్షా కేంద్రం కోసం అధికారులు కేటాయించారు. కేవలం పేపర్ వన్ కోసం మాత్రమే తాండూరు పరీక్ష కేంద్రాలను కేటాయించారు తాండూర్లులో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలకు 485 మందిని అలాట్ చేశారు. ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాలలో 240 మంది, సెయింట్ మార్క్స్ పాఠశాలలో మరో 240 మంది అభ్యర్థులకు పరీక్ష కేంద్రాలను కేటాయించారు. అయితే వీరు కాకుండా మరో ఐదుగురు మిగిలిపోవడంతో వారికి ప్రత్యేకంగా పరీక్షా కేంద్రాన్ని కేటాయించారు.. నిబంధనల ప్రకారం ఒక్కో పరీక్ష కేంద్రంలో కేవలం 240 మంది మాత్రమే పరీక్ష రాయాలని ఉంది.. దీంతో మిగిలిన 5 మంది కోసం ప్రత్యేకంగా పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం.. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు టెట్ పేపర్ వన్ పరీక్ష ప్రారంభమయింది. ప్రభుత్వం నెంబర్ వన్ పాఠశాలల్లో 240 మందికి గానుఏడుగురు, సెయింట్ మార్క్స్ పాఠశాలలో 240 మంది గాను 15 మంది, అలాగే ఐదుగురి కోసం కేటాయించిన న్యూ నలంద పాఠశాలలో ఒక అభ్యర్థి గైర్హాజరయ్యారు. మొత్తం మూడు కేంద్రాల్లో కలిపి 485 మంది అభ్యర్థులు గాను 23 మంది గైర్హాజరయ్యారని తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ తెలిపారు.

## ప్రతీ ఒక్కరు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలి

- అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన



వికారాబాద్ ,సెప్టెంబర్ 15 ,మనం ప్రతినిధి: 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అన్నారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, పూడూరు మోడల్ స్కూల్ లలో ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాముఖ్యత, నైతిక ఓటింగ్ పై విద్యార్థులకు అవగాహనతో పాటు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం, ప్రాముఖ్యతను తెలిపేలా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. 18 ఏళ్లు నిండిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లు కూడా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు నిండే వారు తమ పేరును ఈ నెల 19 లోగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పేర్లు, చిరునామా మార్పులకు సంబంధిత ఫారాలు పూరించి బిఎల్ఓలకు లేదా తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఓటరుగా నమోదుతో పాటు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి కోటాజి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సరైన ఆహారం తీసుకుని పోషకాహార లోపాన్ని తరిమికొట్టాలి

- పోషక విలువలున్న ఆహారం ప్రతి రోజు తీసుకోవాలి
- ఎదిగే వయస్సులో ఆరోగ్యంగా ధృడంగా ఉండాలి
- పోషణ పక్ష కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన
- ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్

జనగామ, సెప్టెంబర్ 15, మనం ప్రతినిధి : సరైన పోషక ఆహారం తీసుకున్నట్లైయితే పోషకవిలువలను పెంచుకోవచ్చని ఎదిగే వయస్సులో ఆరోగ్యంగా దడంగా ఉండాలని పోషకవిలువలున్న ఆహారం ప్రతి రోజు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్, అన్నారు. గురువారం సోమరాజుపల్లి పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్ కమల ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గర్భిణీ స్త్రీ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గర్భంతో ఉన్న ఉన్న మహిళలు సరైన పోషకాలున్న ఆహారం తీసుకోవాలని ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

- పార్టీని మోసం చేసినోళ్లను తుక్కుగా ఓడించాలి
- జయభేరి సభకు భారీగా తరలిరావాలి
- మాజీ మంత్రి చెన్నారెడ్డి, స్ట్రాటజీ కమిటీ సభ్యులు కేఎల్ఆర్



తాండూరు, సెప్టెంబర్ 15, మనం న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తాండూరు అసెంబ్లీ కాంగ్రెస్ నుంచి గెలుపొంది విరాయించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కిచ్చన్న లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి మాజీ మంత్రి చిన్నారెడ్డి మరియు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,ఈనెల 16వ తేదీ 17వ తేదీ 18వ తేదీన కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్సాహం నింపే రోజు ఈ నెల 17వ తేదీన తుక్కుగుడా దగ్గర జరిగే విజయభేరి సభను విజయవంతం చేయాలని సోనియా గాంధీ భారీ బహిరంగ సభ ఇన్చార్ సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈనెల తుక్కుగూడలో జరిగే సోనియా గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అలాగే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త భూస్థాయి నుంచి కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు దేయంగా పనిచేయాలని అన్నారు అంతేగాక వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తాండూర్‌లోని రోహిత్ రెడ్డిని ఓడించాలని అన్నారు 2018 ఎన్నికల్లో తాండూర్ ప్రజలు తప్పు చేయలేదని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిపించిన రోహిత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులు చేసి ప్రభుత్వానికి లాలుచి పడి పార్టీ మారారని అన్నారు అలా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది విరాయించిన ఎమ్మెల్యేలను ఓడించడమే రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రజలను మోసం చేసిన ఇలాంటి వ్యక్తులను తుక్కు తుక్కుగా ఓడించాలని అన్నారు. టికెట్టు ముఖ్యం కాదని కాంగ్రెస్ పార్టీ గెలుపే ముఖ్యమని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిమాజీ మంత్రి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈనెల తుక్కుగూడలో జరిగే సోనియా గాంధీ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి తరలిరావాలి అన్నారు. అలాగే సోనియా గాంధీ ప్రకటించే గ్యారెంటీ కార్డు హామీలను ప్రతి ఇంటికి చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్ కార్యదర్శి ధారాసింగ్ నాయకులు ఉత్తమ్ చంద్ జనార్ధన్ రెడ్డి నగేష్ కౌన్సిలర్లు మధుబాల మధులత పట్టణ అధ్యక్షులు హాబీబ్ లాల్ వివిధ మండల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



## విద్యతోనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి

- ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి
- హాస్టల్ వార్డెన్ స్వప్న సేవలు బేష్
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



తాండూరు సెప్టెంబర్ 15, మనం న్యూస్: విద్యావంతులైన స్త్రీలు జీవితంలో చక్కటి అవగాహనతో నిర్ణయాలు తీసుకోగలుగుతారు కుటుంబం సమాజం మరియు దేశం అభివృద్ధి చెందడానికి విద్య చాలా ముఖ్యమైందని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ బిసి కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి అన్నారు,శుక్రవారం రోజు ఉదయం తాండూరు పట్టణంలో బిసి బాలికల కళాశాల వసతి గృహం హాస్టల్ వార్డెన్ స్వప్న ఆహ్వానం మేరకు ప్రభుత్వం అందిస్తున్న ప్లేట్స్ గ్లాసులు రాజ్ కుమార్ విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు పేద విద్యార్థుల చదువుకొరకై వేలాది రూపాయలు వేచిస్తుందని అందుకు అనుగుణంగా ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడాలని విద్యార్థులను కోరారు గత 13 సంవత్సరాల నుండి హాస్టల్ వార్డెన్‌గా సేవలందిస్తున్న స్వప్న ప్రతినిత్యం విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తుంటారని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్న స్వప్న ధన్యవాదాలు తెలియజేశారు తాండూర్ ప్రాంతంలో సొంత హాస్టల్ భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సొంత భవనాలు నిర్మించాలని అలాగే విద్యార్థులకు నేటి టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఆధునికమైన వసతులు సమకూర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ స్వప్న బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి ప్రధాన కార్యదర్శి అనిత ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి కార్యదర్శి నరసమ్మ షైన్ బేగం బీసీ యువజన కార్యదర్శి బోయ రాధాకృష్ణ బీసీ యువ నాయకులు రాము ముదిరాజ్ సాయి భాస్కర్ మతిన్ శ్రీనివాస్ సురేందర్ నగేష్ తదితరులు పాల్గొని విద్యార్థులకు గ్లాసులు ప్లేట్స్ అందజేశారు.

## వికారాబాద్ జిల్లాలో ప్రశాంతంగా టెట్ పరీక్ష పరిశీలన

- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి



వికారాబాద్ ,సెప్టెంబర్ 15, మనం ప్రతినిధి : ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌ను శుక్రవారం వికారాబాద్ జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించారు. టెట్ - 2023 అర్హత పరీక్షకు సంబంధించి వికారాబాద్ జిల్లాలో మొత్తం 25 పరీక్ష కేంద్రాలలో పేపర్ - 1 కు 5765 మంది, అలాగే పేపర్ - 2కు 3846 మంది అభ్యర్థులు పరీక్ష రాసినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలియజేశారు. పరీక్ష రాయబోయే అభ్యర్థులను ఉదయం 9:30 గంటలలోపు పరీక్ష హాలులోకి, అలాగే మధ్యాహ్నం జరగబోయే పరీక్షకు 2.30 నిమిషాల్లోపు మాత్రమే అనుమతించారు. ఒక్క నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను పరీక్ష హాల్లోకి అనుమతించలేదు, అభ్యర్థులు ఎవరు కూడా పరీక్షల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు సెల్ ఫోన్‌లను తీసుకురాకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే. పరీక్ష హాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన యాక్ట్ 25/97 ప్రకారం శిక్షార్హులు అవుతారనీ తెలిపారు. టెట్ -2023 పరీక్షకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నచో 08416 - 254964 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పరిశీలించారు సంబంధిత అధికారులందరికీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించుటకు గాను అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు .పలు రకాల సూచనలు జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగింది. జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర), సంగం లక్ష్మీబాయి పాఠశాలలో నిర్వహిస్తున్న టెట్ పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ లతో మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పడి ఉన్న చెత్తను గమనించి, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకాదేవి, డిప్యూటీ తహసిల్దార్ రాజేందర్ రెడ్డి ఉన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలి

- సమ్మెపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తున్నాం : వ్యవసాయ కార్మిక సంఘం
- కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు



తాండూరు, సెప్టెంబర్ 15, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం వంటి కీలక డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింప జేయాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,యువజన నాయకులు సంతోష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తాండూర్ లో 5వ రోజుకు చేరుకున్న అంగన్ వాడీల నిరవధిక సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి ప్రసంగించారు ఆయన మాట్లాడుతూ సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలవక పోవటం అప్రజాస్వామికం అన్నారు మళ్ళీ పాత పద్ధతి లోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసిడిఎస్ మంత్రి హామీలివ్వడం సరి కాదన్నారు ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనిసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు ఇన్సూరెన్స్ 2 లక్షలు ఇస్తామన్న వాగ్దానానికి ఎటువంటి జీవో ఇవ్వలేదన్నారు. మళ్లీ అంగన్వాడి ఉద్యోగుల్ని మోసం చేసే విధంగా మంత్రి హామీలు ఇచ్చారన్నారు. అంగన్ వాడి సమ్మెలో న్యాయం ధర్మము ఉందన్నారు తక్షణమే డిమాండ్లు పరిష్కరించాలన్నారు పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలన్నారు. పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తాండూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు బేబీ ఉపాధ్యక్షులు జయంతి శోభ చంద్రకళ హారతి లీలావతి రమాదేవి తిరుమల మ్మ సంధ్యారాణి మారుతమ్మ కార్యదర్శి సుధారాణి వసంత వాణి భాగ్యలక్ష్మి అంగన్ వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

- బీజేపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిద్దిపేట పట్టనంలో బీజేపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటాన్ని సీఎం కేసీఆర్ అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం జరిపితే ఒక వర్గం వారు బాధపడుతారని ప్రభుత్వం సమైక్య దినోత్సవం అని పేర్కొనటాన్ని తప్పు పట్టారు. తెలంగాణ దినోత్సవం పాఠశాల పుస్తకాల్లో విమోచన పోరాటాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. సైనికులు మరణించిన స్థలాలను స్మారక చిహ్నాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యోధులు మరణించే ప్రదేశాలను స్మృతి కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేమిటని ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ఎందుకు నిర్హించడం లేదని ప్రశ్నించిన కేసీఆర్ ఇప్పుడు అధికారంలో ఉండి ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్ రావు, కోడూరి నరేష్, ఉడుత మల్లేశం,నర్సింహారెడ్డి, విభీషణ్‌రెడ్డి, గోనె మార్కండేయులు, దాబా నరేష్, కనకరాజు, శ్రీనివాస్, కర్ణాకర్, వెంకట్, యాదన్ రావు, కృష్ణ, సాయి, కిరణ్, భోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పైన పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలి

- డిమాండ్ చేసిన విద్యార్థుల తల్లిదండ్రులులి
- 7 నెలలుగా తమ పిల్లలు విద్యకు దూరం అయ్యారని ఆవేదన
- ప్రాజెక్ట్ అధికారిపైన మానవ హక్కుల కమిషన్‌కి ఫిర్యాదు చేయనున్న తల్లిదండ్రులు



వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే చదువు రావడం లేదని పిల్లల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చిరుత పల్లి జీపీఎస్ పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు చిరుత పల్లి గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఏడు నెలలుగా ఏకోపాద్యాయురాలు చేత పాఠశాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. 51 మంది గిరిజన విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయురాలు బోధించ లేక పోతున్నారని, అందువల్ల పిల్లలకు చదవడం, రాయడం, లెక్కలు చేయడం కూడా రావడం లేదని మీడియా ముందు వాపోయారు. ఎన్ని సార్లు ఐటిడిఏ విద్యాశాఖ అధికారి డిడి పోశం కి, పిఓ అంకిత్ కు దరఖాస్తు చేసుకున్న పట్టించు కొక పోవడం తోనే తల్లితండ్రులు అంతా ఏటూరునాగారం ఐటిడిఏ ముందు ధర్నా చేశామని తెలిపారు. సర్పంచ్ నర్సింహా మూర్తి మా పిల్లల చదువు కోసం మాకు అండగా నిలిసి పోరాటం చేస్తున్నాడని తెలియజేశారు. విద్యాశాఖ అధికారి డిడి పోశం ను నిలదీసి అడిగినందుకే ఆయన కేసు పెట్టినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ పైన కేసు పెట్టి మమ్మల్ని భయపెట్టించాలని అధికారులు కుట్ర చేసినట్లు తెలిపినారు. సర్పంచ్ నర్సింహా మూర్తి పైన పెట్టిన అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలని ప్రాజెక్ట్ అధికారిని తల్లితండ్రులు డిమాండ్ చేశారు. కేసు వెనక్కి తీసుకోక పోతే 7 నెలలు గా ఉపాధ్యాయుడిని నియమించకుండా తమ పిల్లలకు విద్యకు దూరం చేసిన డిడి పోశం పైన విద్యా హక్కు చట్టం ప్రకారం 51 కేసులు పెడతామని తెలియజేశారు. ప్రాథమిక ఉచిత విద్య రాజ్యాంగం ఇచ్చిన మా హక్కు అని అన్నారు. అది కల్పించాల్సిన బాధ్యత అధికారుల పైన, ప్రభుత్వం పైన ఉండన్నారు. ప్రజల పైన కేసులు పెట్టే విష సంస్కృతీ మారాలన్నారు. అధికారుల్లో జవాబు దారితనం ఉండాలని అన్నారు. మా పిల్లలను చదువు కు దూరం చేసి మమ్మల్ని ఇంకా అమాయకత్వం లోకి నెత్తుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిడి పోశం పిల్లల తల్లి తండ్రులను తప్పు పట్టడం సరికాదని అన్నారు. మాకు ఏ సమస్య లేకపోతె ఐటిడిఏ కి వచ్చి ధర్నా చేసే అవసరం ఏంటని ప్రశ్నించారు డిడి తప్పుడు ప్రకటనలు ఇవ్వడం మానుకోవాలని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం మా పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించక పోగా, అడిగినందుకు సర్పంచ్ పైన దౌర్జ్యంగా డిడి చేత కేసు పెట్టించిన ప్రాజెక్ట్ అధికారి పైన మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు మీడియా కి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సిద్దిపేట పట్టణ యూత్ అధ్యక్షులుగా గట్టు నర్సింలు



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ః ముదిరాజ్ సిద్దిపేట పట్టణ కమిటీ యూత్ అధ్యక్షులుగా సిద్దిపేట టిహెచ్ఆర్ కాలనీకి చెందిన గట్టు నర్సింలు ఎన్నికయ్యారు. శుక్రవారం మంత్రి హరీష్‌రావు సమక్షంలో ముదిరాజ్ కుల బంధువుల చేతుల మీదుగా నర్సింలు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ భవిష్యత్తులో ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. తనపై బాధ్యత ఉంచి పదవి అప్పగించినందుకు ముదిరాజ్ బంధువులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# నిబంధనలు... బేఖాతరు...?

- మున్సిపల్ చట్టానికి తూట్లు పొడుస్తున్న వైనం
- సెట్ బ్యాక్ లేకుండానే అక్రమ నిర్మాణాలు
- మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ సిబ్బందంటు ఆరోపణలు
- ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు
- బహిరంగంగానే రోడ్డుపై కట్టడాలు చేపడుతున్న అక్రమార్కులుం

సూర్యాపేట సెప్టెంబర్ 15, మనం ప్రతినిధి: జిల్లా కేంద్రంలో రోజు రోజుకు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు పెరుగిపోతున్నాయి.... దీనికి కారణం అధికారుల చేతివాటమనే బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి...... విషయంలోకి వెళితే.... రాష్ట్ర ప్రభుత్వం ఇటివల అమలులోకి తీసుకోచ్చిన నూతన మున్సిపల్ చట్టం ప్రకారం ఇండ్ల, కమర్షియల్ నిర్మాణం చేపట్టేవారికి... అవేవి నిబంధనలు పట్టవన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.... ముఖ్యంగా సూ ర్యాపేట జిల్లాగా ఏర్పడిన నాటి నుండి అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా నిర్మాణా లు జరుగుతున్నాయి.... పట్టణ కేంద్రంలో పలు చోట్ల ఈ నిబంధనలను పాతరేస్తున్నారు...... ఇందులో భాగంగా స్థానిక బొడ్రాయి బజార్ నుండి పూల సెంటర్ కు వెళ్లే మార్గంలో సెట్ బ్యాక్ లేకుండానే ఒక యజమాని కమర్షియల్ దుకాణ నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు..... మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రోడ్డు ప్రకారం 40 ఫీట్లు ఉండవల్సిన రోడ్డును ఈ యజమాని అక్రమ







నిర్మాణంతో అదికాస్త ప్రభుత్వ రోడ్డును అక్రమించి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాన్ని చేపట్ట డం అక్కడి కాలనీ వాసులలో చర్చనీయాంశంగా మారింది..... నిత్యం జనసంచారం జరిగే రోడ్డునే కొంత భాగం అక్రమించి మున్సిపల్ అధికారులు ఇచ్చిన అనుమతికి విరుద్ధంగా.... యథేచ్ఛగా నిర్మాణం కొనసాగిస్తున్నాడు..... అసలు అనుమతి ఒక రకంగా ఉంటే మరోలా కట్టడానికి దుకాణదారులు ప్రయత్నిస్తున్నారు..... పట్టణంలో అక్రమ నిర్మాణాలు ఎక్కడ జరుగకుండా చూడాల్సిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది మామూళ్ల మత్తులో ఊగిసలాడుతున్నారంటు విమర్శలు గుప్పుమంటున్నాయి....... సదరు నిర్మాణ దారులు పైకం ఒప్పజేబితే అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తైన చూడకపోవడం గమనార్హం...... దీంతో ఇష్టానుసారంగా నిబంధనలను తుంగలో తొక్కి కట్టడాలను చేపడుతున్నారు.... దీంతో పాటు జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశా ల ఎదురుగా కూడా అదే రీతిలో నిర్మాణం చేపడుతున్న ప్రాంతంలో 40 ఫీట్లు రోడ్డు ఉండాల్సి ఉండగా సదరు నిర్మాణ దారుడు అక్రమ కట్టడంతో అదికాస్త 20 ఫీట్లకు చేరుకోవడం కొసమెరుపు..... ఇదంతా మున్సిపల్ అధికారులకు తెలిసే జరుగుతుందని, ఆ ప్రాంత వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.... లేకుంటే యథేశ్చగా కళ్లముందు ఇలాంటి అక్రమ కట్టడాలకు పాల్పడుతున్న మున్సిపల్ ఉన్నత అధికారులు మాత్రం పట్టిపట్టన ట్లుగా వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుంది..... ఇదేమని కొందరు ప్రశ్నిస్తే తాము అధికార పార్టీకి చెందిన నాయకులమని బెదిరింపులకు సైతం దిగుతున్న సందర్భాలు లేకపోలేదు...... ఇదే నిరుపేదలు ఇంటి నిర్మాణం చేపడితే, ఇంచుజాగ ముందుకు జరిగిన ఆగమేఘాలమీద అక్కడి చేరుకుని ముందుకు జరిగిన స్థలాన్ని కూల్చివేసే అధికారులు, బడాబాబులు అంగబలం, అర్ధబలంతో, రాజకీయ అండతో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తుండటం దేనికి సంకేతమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి...... ఇప్పటికైన మున్సిపల్ ఉన్నతాధికారులు జిల్లా కేంద్రంలో పలు చోట్ల జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కూకటివేళ్లతో కూల్చివేస్తారో, లేక రెండు రోజులు హడావుడిచేసి వదిలేస్తారో వేచి చూడాలి మరి.

### నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు: కమీషనర్

మున్సిపాలిటీలో ఇండ్లు, దుకణాల నిర్మాణాల పనులు మున్సిపల్ నిబంధనల ప్రకారమే చేపట్టాలని, అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను చేబడితే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో కొన్ని చోట్ల అక్రమ నిర్మాణాలను గుర్తించి టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో నోటీసులు పంపడం జరిగిందని, అదే విధంగా అధికారులతో అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల దృష్టికి అక్రమ కట్టడాల పై నేరుగా పిర్యాధుతో పాటు ఆన్‌లైన్‌లో కూడా పిర్యాధు చేయవచ్చునని, దీనికి సంబంధించి టాస్క్ ఫోర్స్ కమిటీకి పంపుతామని, దీంతో వారి పర్యవేక్షణలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని, అలా జరుగకుండా భవంతులు నిర్మించుకునేవారు తప్పకుండా నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో భవిష్యత్‌లో సమస్యలను ఎదుర్కోనాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అక్రమ వసుళ్లకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

## మాల జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నిక



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ః తెలంగాణ మాల జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గండమల్ల మధును ఎంపిక చేశామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మధుకు నియామక పత్రం అందించి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరికి అందేలా కృషి చేయాలని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పథకాలపట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. దళితులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. అన్ని గ్రామాలకు విస్తరించే విధంగా సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా అన్ని గ్రామ, మండల, జిల్లాల కమిటీలను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: ఈ నెల 17న హైదారాబాద్‌లో నిర్వహించబోయే విజయభేరీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గోని విజయంవంతం చేయాలని రాష్ట్ర టిపిసిసి కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. ఈ బహి రంగ సభకు ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ, ప్రస్తుత ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేలు, ఇతర ముఖ్యనేతలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: కృష్ణాజిల్లా నందిగా రూరల్ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామలో న్యాయవాధిగా పనిచేస్తున్న కోట రాజు పట్ల నందిగామ రూరల్ సీఐ నడ్డిరోడ్డుపై దురుసుగా ప్రవర్తించి అతని కాలర్ పట్టుకుని లాగి భౌతిక దాడికి పాల్పడిన సీఐ చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ..... గౌరవ ప్రదమైన న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడికి పాల్పడటం దారుణమైన విషయమన్నారు. అతనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణచట్టాన్ని రూపొందించిన వెంటనే అమలు పరచాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జిల్లా ప్రధానన్యాయమూర్తి రాజ గోపాల్, సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్‌లకు తీర్మాణ పత్రం అందజేవారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, నట్టే సత్యనారాయణ, చల్లా కృష్ణయ్య, చనగాని యాదగిరి, వట్టికూటి అంజయ్య, రమణారెడ్డి, మీసాల అంజయ్య, రాఘవరావు, సురేష్, వెంకయ్య, శ్రీనివాస్‌రావు, గోపినాథ్, హుస్సేన్, వీరయ్య, రామలక్ష్మారెడ్డి, రాముడు, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారం కాంగ్రెస్‌దే

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం
- హుజూర్‌నగర్-కోదాడలో 50వేల మెజార్టీ సాధిస్తాం
- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: వచ్చే అంసెబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో కామిశెట్టి రంగయ్యనగర్‌లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నూతనంగా నిర్మించుకున్న ఇంటిలో గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పార్టీ కుటుంబసభ్యులకు, అభిమానులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభ సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. హుజూర్‌నగర్- కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేలల అందుబాటులో ఉండాలనే ఉదేశంతో, ప్రజల కోరిక మేరకు హుజూర్‌నగర్‌లో సొంత ఇంటినిర్మాణం చేసుకున్నానన్నారు. 30ఎళ్ళ నా రాజకీయ జీవితంలో 6సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా పనిచేశానని అవినీతి మచ్చలేని నాయకుడిగా ప్రజలలో గుర్తింపు పొందానన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, దళిత ముఖ్యమంత్రి, దళితులకు, గిరిజనులకు 3ఎకరాల భూపంపిణి, ముస్లీం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగ భతి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్దపు మాటలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై, ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు బణాయిస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, అటవి భూముల అక్రమణలు, కమిషన్లతో అక్రమంగా సంపాదించి డబ్బుతో మళ్ళీ గెలవాలని చూస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెపుతారన్నారు. ఎమ్మెల్యేలు, ప్రభుత్వంపై ప్రజలకున్న వ్యతిరేఖతే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70స్థానాలకు పైగా గెలిచి తెలంగాణలో అధికారంలోకి వస్తుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని హుజూర్‌నగర్‌లో నేను, కోదాడలో నా సతీమణి ఉత్తమ్‌పద్మావతి 50వేల మెజార్టీతో గెలుస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, సాముల జైపాల్‌రెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, భూక్య మంజూనాయక్, మోతీలాల్‌నాయక్, గోపా లనాయక్, సుబ్బారావు, బాచిమంచి గిరిబాబు, గల్లా వెంకటేశ్వర్లు, సుంకరి శివరాం, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, ముఖ్యనాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉత్తమ్ సమక్షంలో చేరికలు.... ఎంపీ ఉత్త మ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండ లాలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



పెన్ పహాడ్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: మండల కేంద్రంలో శుక్రవారం తూముల జగదీషరావు జ్ఞాపకార్థం 4 ఫీట్లు ఎత్తుగల 30 మట్టి విగ్రహాలను ఆయన కూమారుడు తూముల సాయి ప్రసాద్ మోక్షితులు పంపిణి చేశారు. వీటి విలువ సూమారు రూ. 4లక్షల వ్యయంతో తయారు చేసి ఉత్సవ కమిటీ సభ్యులకు అందించడం జరిగిందని దాతలు తెలిపారు. పర్యవరణాన్ని కాపాడేందుకే మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరహరి, నాగరాజు, వినోద్, భాస్కర్, జాను తదితరులు పాల్గోనారు.

## ఇండియన్ స్వచ్ఛత లీగ్‌పై అవగాహన కార్యక్రమం




హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వరకు పారిశుద్ధ్యం పైన, తడిపొడి చెత్తను వేరు చేయడం, హోం కంపోస్ట్ తయారీపైన పట్టణంలోని విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహణ కల్పించడం జరిగింది. పట్టణం నుండి వాలంటీర్స్‌గా రిజిస్టర్ అయిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినివిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల వారి సహాయసహకారాలతో క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీవిద్యార్థులకు, ఉపాధ్యాయులకు తడిచెత్త, పొడి, హానికరమైన చెత్తను వేరు చేయుట పైన, హోం కంపోస్ట్ తయారీపై ప్రయోగాత్మక అవగాహణ కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా పాఠాలు బోధించే ఉపాధ్యాయులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిర్మూలించుటలో ప్రజలను చైతన్యవంతం చేయాలని 21 వ వార్డు కౌన్సిలర్ గాయత్రిభాస్కర్ జూట్ బ్యాగులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# శోభయాత్రను ట్యాంక్ బండ్‌లోనే చేపట్టి తీరుతాం

సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 15 మనం న్యూస్ః వినాయక చవితిలో భాగంగా నవరాత్రులను ఎంతో పవిత్రంగా నిర్వహించిన భక్తులు విగ్రహాలను సమీపంలో ఉన్న చెరువు, కుంటలలో నిమజ్జనం చేయడం మొదటి నుండి వస్తున్న అనవాయితి అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. సూర్యాపేటలో కూడా మొదటి నుండి వినాయకుని నిమజ్జనవేడుకలు సద్దల చెరువులోనే చేయడం జరుగుతుందని, ఇప్పుడు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఇక్కడ విగ్రహాలను నిమజ్జనం చేయకూడదని హుకూం జారీ చేస్తున్నారని బిజెపి తప్పకుండా ఈ ప్రాంతంలోనే నిమజ్జన వేడుకలను నిర్వహించి తీరుతుందని స్పష్టం చేశారు. హిందువులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగకు అడ్డు చెప్పే మంత్రి జగదీష్‌రెడ్డి మసీద్, చర్చిలకు వెళ్లి అక్కడ ప్రార్థనలు ఎలా చేయాలో చెప్పే దమ్ముందాఅని సవాలు విసిరారు. ముసి కెనాల్‌పై అక్రమకట్టడాలు మంత్రి అనుచరులు నిర్మిస్తుంటే చూసి చూడనట్లు కలెక్టర్ వ్యవహరిస్తున్నారని, మంత్రి చెప్పిందే తడవుగా అధికారులు పూర్వం మంత్రి అనుచరులు చేపట్టిన అక్రమ కట్టడాలను నేడు కూల్చివేసి అక్కడ బిటి రోడ్డును నిర్మిస్తున్నారని, మంత్రి ఎవరి వద్దనుండి అనుమతి తీసుకుని రోడ్డు నిర్మాణం చేపట్టడాని విమర్శించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌ను 2018లో తీసుకుని వస్తే అప్పుడు సిఎం కేసిఆర్ ఆ పథకాన్ని పట్టించుకోకుండా ఇప్పుడు ఆ పథకాన్నే ప్రజలకు అందిస్తున్నారని, పైగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డిజిటల్ కార్డును సైతం మార్చి తన ప్రభుత్వం ఇస్తున్నట్లుగా ప్రజలను బురిడి కొట్టిస్తున్నారని, లోగో మార్పింగ్ క్రిమినల్ కేసు కిందకు వస్తుందని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళాతనని చెప్పారు. దామోదర్‌రెడ్డి వద్ద నున్న దండుపాళ్యామే ఇప్పుడు మంత్రి జగదీష్‌రెడ్డి వద్దనున్నారని, అక్కడి నుండి రెండు అంకెలుగా ఇచ్చిన వారు మంత్రి వద్దకు రాగానే నాలుగు అంకెలుగా మారి ప్రజలను పీడిస్తున్నారని అన్నారు. మినీ ట్యాంక్ బండ్‌లోనే నిమజ్జన వేడుకలను నిర్వహించి తీరుతామని దమ్ముంటే ఆపాలని సవాలు విసిరారు. రాబోయే ఎన్నికల్లో 50 వేల ఓట్ల మేజారీటితో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్నాటి కిషన్, అబిద్, కార్తిక్‌రెడ్డి, ధనుంజయ్‌గౌడ్, శశిధర్, చల్లమల్ల నర్సింహ తదితరుఉలు పాల్గోన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15, మనంన్యూస్: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాధాదుర్గ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యతిపతిరావులు ముఖ్యఅతిథులుగా హజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని విద్యార్థులను అత్యున్నత శిఖరాలకు చేర్చేవారు ఉపాధ్యాయులేనన్నారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువా, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్, బేబిరాణి, వాసిరెడ్డి, అన్నపూర్ణ, వెంకటేశ్వర్‌రావు, జయమ్మ, పతంజలి శాస్త్రీ బానోతు సైదానాయక్, షమీం, వెంకటేశ్వర్లు, లక్ష్మి, భవాని, సరిత, కవిత, సీఆర్పి సైదులుచారి, నాగ, లత, సత్యనారాయణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75వ వారోత్సవాల సందర్భంగా సీపీఎం పార్టీ చింతలపాలెంలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్న సందర్భంగా బహిరంగసభను పార్టీ, ప్రజాసంఘాల వారు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సందర్భంగా, ప్రజా పోరాటాలలో అమరులైన అమరవీరులకు నివాళులర్పించుటకు జరిగే సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకట్‌రెడ్డి, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, తంగెళ్ళ వెంకటచంద్ర, ముఖ్యనాయకులు తుమ్మకొమ్ము యోన, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్న వీరమల్లు, చింతకుంట్ల వీరయ్య, తురక వీరయ్య, చింతకాయల పర్వతాలు, చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, సాంబయ్య, వీరబాబు, లక్ష్మీనర్సింహ, వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

తుంగతుర్తి సెప్టెంబర్ 15, మనం న్యూస్: ఈ నెల 18న జరిగే వినాయక చవితి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ప్రశాంతమైన వాతరవణంలో నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై ప్రవీణ్‌కూమార్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ. మట్టి గణపతిని పూజించి పర్యవరణాన్ని కాపాడుదామని, అలాగే ఏలాంటి ఘర్షణ వాతవరణంలేకుండా భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని, సూచించారు.

## కాంగ్రెస్ గెలుపులో కీలకపాత్ర పోషించనున్న సోషల్ మిడీయా

తుంగుతుర్తి, సెప్టెంబర్ 15, మనం న్యూస్: రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని దీనికి సోషల్‌మిడీయానే వేదిక కానుందని నియోజకవర్గ సోషల్ మిడీయా కోఆర్డీనేటర్ రామ్మడుగు నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి నివాసంలో మిడీయా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, పార్టీ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యచరణ చేపడుతున్నట్లు తెలిపారు.

ఇక్కడి నుండి ఎవరు కాంగ్రెస్ నుండి అభ్యర్తి పోటీ చేసిన గెలు పే లక్ష్యంగా పని చేస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మి డీయాకో ఆర్డీనేటర్లు కొత్తపల్లి ఉపేందర్, కొలిపాక సాయి, హరీష్, మహేష్, జయంత్, రవి, సైదులు, నవీన్, తదితరులు పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



తిరుమలగిరి సెప్టెంబర్ 15, మనం న్యూస్: పట్టణంలోని అంబే ద్కర్ కాలనీలో లయన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నధానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మందడి ప ద్మారెడ్డి, సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, డా. సురేష్‌యాదవ్, యా దగిరి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



కరీంనగర్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): కాలుష్య భూతాన్ని తరమి కొట్టేలా, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా కృషి చేస్తోంది భరోసా స్వచ్ఛంద సంస్థ. ప్రతీ ఏటా ప్రకృతి సిద్ధంగా దొరికే రేగటి మట్టితో వినాయకుని ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు సంస్థ నిర్వాహకులు. ఈ యేడు కాంగ్రెస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి సౌజన్యంతో మట్టి వినాయకులను తయారు చేయించి పండుగ మూడు రోజుల ముందుగానే పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగరాజు. తాజాగా కరీంనగర్ టవర్ సర్కిల్లో మట్టి గణపతి ప్రతిమలు, పూజ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత, మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి హాజరై ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు కొత్త జయపాల్ రెడ్డి. భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నాగరాజును ఆయన అభినందించారు. ఆరేళ్లుగా కాలుష్య నివారణకు మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యవరణ పరిరక్షనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. నాగరాజును స్ఫూర్తిగా తీసుకుని మట్టి ప్రతిమలు ఎక్కువగా పంపిణీ చేసి కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అక్కెనపల్లి నాగరాజు, మల్యాల వేణుగోపాల్, పాత శ్రీనివాస్, వెన్నం రజితరెడ్డి, గంప అనిల్, జంజిరాల వేణుగోపాల్, కొమురవెల్లి సతీష్, వెంకన్న, వసంతరావు, నటరాజ్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, గౌతం, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): జిల్లాలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ అన్నారు. శుక్రవారం టెట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 4వేల 909మంది అభ్యర్థులు టెట్ పరీక్ష రాసేందుకు జిల్లాలో 11పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా ఉదయం టెట్ పరీక్షకు 2వేల 553మంది అభ్యర్థులకు గాను 2వేల 15మంది అభ్యర్థులు హాజరు కాగా, 538 మంది గైర్హాజరు అయ్యారని, ఉదయం మొత్తం 78.93 శాతం హాజరు నమోదు జరిగిందని తెలిపారు. టెట్ పరీక్ష మధ్యాహ్నం పేపర్కు జిల్లాలో 2వేల 356మంది అభ్యర్థులకు గాను 2వేల 139మంది అభ్యర్థులు హాజరు కాగా, 217మంది గైర్హాజరు అయ్యారని, మధ్యాహ్నం మొత్తం 90.78శాతం హాజరు నమోదు జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## దేశంలోనే అధిక వైద్య కళాశాలలున్న రాష్ట్రం తెలంగాణ

- కార్మిక, ఉపాధి శాఖమంత్రి మల్లారెడ్డి

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): దేశంలోని అధిక వైద్య కళాశాలలున్న రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుచే తొమ్మిది వైద్య కళాశాలలు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అంకుసాపూర్ గ్రామంలో నిర్మించిన వైద్య కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కు, వైద్య కళాశాల మున్సిపల్ నాగార్జున చారిలతో కలిసి పాల్గొన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జి ల్లాలో వైద్య కళాశాల ప్రారంభించడం సంతోషంగా ఉందని, యువత ఈ వైద్య కళాశాలను సద్వినియోగం చేసుకొని వైద్యులుగా ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యాదవ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణా, జెడ్పిటిసి సభ్యులు అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, ఎంపిటిసి సభ్యులు తిరుమల, అంకుసాపూర్ సర్పంచ్ బానోత్ పార్వతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ ఎన్నికలు

కరీంనగర్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రస్థాయి డెమోక్రటిక్ చెస్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన స్థానిక సప్తగిరి కాలనీ, బైపాస్ రోడ్డులోని ఎస్ఆర్ఆర్ బాంకెట్ హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డెమోక్రటిక్ అసోసియేషన్ ఎన్నికలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర డెమోక్రటిక్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు అమిత్ పాల్ సింగ్, దయాబేతి, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు న్యాయవాది రాజశేఖర్ రెడ్డి, వై.సమీర్ కుమార్, కంది రవి, బి.సంపత్, రిషి పాల్ సింగ్ తెలిపారు. ఓటు వేసేవారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులు అవుతూ రెండు సంవత్సరాలు ఫిడే ఐడి కలిగి 18 సంవత్సరాల వయసు వారై ఉండాలని ఈ అర్హత కలిగిన క్రీడాకారుల యొక్క తల్లి, తండ్రి కూడా ఓటు వేయడానికి వారి తరపున అర్హత ఉంటుందని తెలిపారు. అందుకే ఓటు నమోదు చేసుకోవాలని పెద్ద ఎత్తున క్రీడాకారులు, తల్లిదండ్రులు ఈ ఎన్నికల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# వైద్య కళాశాల ప్రారంభం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది

- మంత్రి గంగుల కమలాకర్
- వర్చువల్ గా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించిన కెసిఆర్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించుకున్న ఈరోజు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అద్భుతమైన దినంగా సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రగతి భవన్ నుండి సిఎం కెసిఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన 9 ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యా బోధన తరగతులను వర్చువల్ గా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ గోపి, జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య విద్య చరిత్రలో ఈరోజు అద్భుతమైన రోజని చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఘట్టంగా నేటి ప్రారంభోత్సవాన్ని మంత్రి అభివర్ణించారు. గతంలో వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, ఫిల్లిప్పిన్స్ తదితర దేశాలకు వెళ్లి చదివేవారని, గతంలో 5 వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి



జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఎంబిబిఎస్, పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్లు గణనీయంగా పెరిగాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే ప్రస్తుతం4490 సీట్లకు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రస్తుత సంవత్సరం 9 వైద్య కళాశాలలు ప్రారంభించుకున్నాం , వచ్చే విద్యా సంవత్సరం 8 వైద్య కళాశాలల ఏర్పాటుకు సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. వైద్య రంగం పటిష్ట పరిచేందుకు వైద్యులతో పాటు సమాంతరంగా నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ మెడికల్ సిబ్బంది సైతం కీలకమని పేర్కొన్నారు. దేశానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ ఎదిగిందని మంత్రి అన్నారు. వైద్య విద్యార్థులు బాగా చదవాలని, పైన ఇబ్బందులు ఉంటే వెంటనే అధికార దృష్టికి తేవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అంతకుముందు రేకుర్తి బ్రిడ్జి వద్ద మంత్రి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ రేకుర్తి బ్రిడ్జి నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు వేలాదిమంది వైద్య, జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్స్, ఆర్మీ, స్వయం సహాయక సంఘ బృందాలతో భారీ ర్యాలీ వెళ్ళింది. అనంతరం వైద్య కళాశాలలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, నగర్ మేయర్ వై.సునీల్ రావు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, పౌరసరఫరాల శాఖ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వొడితల సతీష్‌బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్.బి గోపి, సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, సుడా చైర్మెన్ జివి.రామకృష్ణ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభకు తరలిరండి

- నాలుగున్నరేళ్ళ తరువాత బండికి కరీంనగర్ ప్రజలు గుర్తుకొచ్చారా?
- గంగులతో ఒప్పందం లేకపోతే ఇన్ని రోజులు నోరెందుకు మెదపలేదు?
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): ఆదివారం సాయంత్రం తుక్కుగూడలో నిర్వహించనున్న విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకే వేదికపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జునఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకత్వమంతా పాల్గొనే విజయభేరి సభకు కరీంనగర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే సభలో ప్రకటించే అయిదు గ్యారంటీ హామీలను సిడబ్ల్యుసి ప్రతినిధి సమక్షంలో సోమవారం అన్ని నియోజకవర్గాల్లో కార్డులు పంపిణీ చేస్తారన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌కు నాలుగున్నరేళ్ల తరువాత నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వచ్చారా..? అని ప్రశ్నించారు. ఇన్ని రోజులు గంగుల కమలాకర్ అవినీతి పాలనపై ఎందుకు నోరుమెదపలేదని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. గంగులతో లోపాయికారి ఒప్పందం ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా జరిగినా, కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగినా, కూడళ్ళ సుందరీకరణలో అవినీతి జరిగినా, అన్ని అభివృద్ధి పనులలో అవినీతి రాజ్యమేలినా ఏఒక్క రోజు మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. ఎంపిగా గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేస్తానంటున్నారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అఖిల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, లయాక్, షబానా మహమ్మద్, నెల్లి నరేష్, ముల్కల కవిత, ఊరడి లత, అన్నె జ్యోతి,పొరండ్ల రమేష్, జీడి రమేష్, మెతుకు కాంతయ్య, సలిమొద్దిన్, సుంకరి గణపతి, పెద్దిగారి తిరుపతి, అశ్రఫ్, వంగళ విద్యా సాగర్, రాజ్ కుమార్, సర్వర్, అజ్మత్, కూన దామోదర్, షేక్ శేహెన్షా, మహమ్మద్ భారీ, తమ్మడి ఎజ్రా, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో రూ.50కోట్ల అభివృద్ధి ఏదీ!?

- పాలాభిషేకాలు తప్పా..అభివృద్ధి మాత్రం శూన్యం
- బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జి దాసరి ఉష ధ్వజం





పెద్దపల్లి, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): పట్టణ అభివృద్ధి కోసం రూ.50కోట్లు, 25కోట్లు అని గొప్పలు చెప్పుకుంటూ పాలాభిషేకాలు చేయించుకుంటున్నారే తప్పా అభివృద్ధి మాత్రం శూన్యమని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష ధ్వజమెత్తారు. శుక్రవారం మన ఊరు, మన ఉష కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డు విద్యానగర్‌లో 39వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు హాజరై ఎనుగు గుర్తును పరిచయం చేస్తూ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల దోపిడిని ఎండగట్టారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ బీఎస్పీ అధికారంలోకి రాగానే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఏవిధంగానైతే కేసీఆర్ కుటుంబపాలన నడుస్తుందో పెద్దపల్లిలోకూడా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి ఇక్కడ కూడా కుటుంబపాలన కొనసాగుతుందని ఆరోపించారు. పెద్దపల్లిలో 36వార్డుల నుండి మున్సిపల్ చైర్మన్ గా ఒక్కరూ కూడా లేరా అని ప్రశ్నించారు. పట్టణంలో అభివృద్ధి శూన్యమని, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు అనేక వ్యాధులకు, రోగాల పాలవుతుంటే కనీసం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌లకు కనీసం చలనం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇంటింటి ప్రచారంలో కనీసం ఇకనైనా ప్రజల గోసలు విని వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నర్ల గోపాల్‌యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, నియోజకవర్గ మహిళా, పట్టణాధ్యక్షులు రమిల్ల శారద, మాచర్ల బబ్లు, ఎండి అజీమ్, రాజన్న,బీవిప్‌టీం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న అచ్యుత్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గాజుల రాజేష్ కన్నా, కోశాధికారి ఏముల దేవేందర్ రెడ్డి, అలగుల సత్తయ్య, పచ్చిక లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులకు నగదు బహుమతి



సుల్తానాబాద్, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థీనీలకు శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతి అందుకున్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకింగ్ రంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ వారు ఫైనాన్సియల్ లిటరసీ, అనే అంశంపై హైస్కూల్ విద్యార్థీనీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ద్వితీయ బహుమతి గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థీనీలు దాసరి శరణ్య, ఆవుల సహస్రలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ చేతుల మీదుగా రూ.2వేలు డిడి రూపంలో ఇద్దరికి రూ.4వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థీనీలకు గైడ్ మల్లెత్తుల కుమారస్వామి, (పిజీటి కామర్స్) పాల్గొన్నారు. ఈసందర్భంగా మోడల్ స్కూల్, జూనియర్ కలేజీ ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆర్థిక అంశాలపై అవగాహన మరియు ఆర్థిక క్రమశిక్షణ పెంపొందించుకొనుటకు ఈకార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విజేతలను అభినందించారు.

## సెప్టెంబర్ 20 నుంచి 23 వరకు ఐటిఐలో స్పాట్ అడ్మిషన్

- పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ నరసింహాచారి




పెద్దపల్లి, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): ఐ.టి.ఐలో ఖాళీగా ఉన్న సీట్లను కేటాయించేందుకు సెప్టెంబర్ 20నుంచి23 వరకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహించడం జరుగుతుందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో 2023-24 విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను, కొత్తగా అప్లై చేసుకునేవారు, అప్లై చేసుకుని సీటు కేటాయించబడని అభ్యర్థుల కొరకు వాక్-ఇన్ (స్పాట్) అడ్మిషన్లు ప్రారంభించామని, అసక్తి గల అభ్యర్థులు ఈనెల 20వ తేది ఉదయం 11గంటలలోగా వెబ్ సైట్లో వివరాలను నమోదు చేసుకోవాలని, ఇప్పటికే 1,2,3విడతలలో నమోదు చేసుకున్న వారు మళ్లీ నమోదు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. ఐటిఐలో నమోదు చేసుకున్న అభ్యర్థులు ఇదివరకు నమోదు చేసుకుని సీటు కేటాయించబడని అభ్యర్థులు తప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్‌లతోఆప్షన్ ఎంచుకున్న ఐటిఐకి వాక్-ఇన్ (స్పాట్) అడ్మిషన్ కొరకు ఈనెల 20న ఉదయం 11గంటల లోపు హాజరు కాగలరని తెలిపారు. ఈఅవకాశాన్ని అభ్యర్థులకు ఈవాక్-ఇన్ (స్పాట్) అడ్మిషన్స్ నందు అవకాశం లేదని, ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ కన్వీనర్/ప్రిన్సిపాల్ నర్సింహాచారి ఆప్రకటనలో తెలిపారు.

# ఓటర్ల జాబితా పటిష్టంగా చేపడుతున్నాం

- కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): ఓటర్ల జాబితాను పటిష్టంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఓటర్ల జాబితా రూపకల్పనపై చీఫ్ రిటర్నింగ్ అధికారి బి.బాల మాయాదేవి జిల్లా కలెక్టర్ శశాంక, ఎన్నికల అధికారులు తో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్ల జాబితా నిర్వహణ తీరును ఓటర్ల జాబితా పరిశీలకులకు సమగ్రంగా వివరించారు. జిల్లాలో 539 పోలింగ్ కేంద్రాలలో 4,57,132 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల ఓటర్లు 12 338 ఉన్నారని, పి.డబ్ల్యూ.డి ఓటర్లు 8,207 మంది ఉన్నట్లు చెప్పారు. అందుకు బి.ఎల్.ఓ.లతో ఇంటింటి సర్వే చేపట్టామన్నారు. ఫామ్-6,7,8 లను ఇవ్వడమే గాక బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ఓటరు సమాచారాన్నిఆన్ లైన్ చేస్తున్నామన్నారు.ఫామ్-6 ద్వారా కొత్త ఓటర్లు, ఫామ్ -7 ద్వారా స్వీకరించిన డబుల్ ఎంట్రీ ఓటర్లను, మృతుల ఓటర్లను క్షేత్ర స్థాయిలో తహసీల్దార్ లు పర్యవేక్షించి డెత్ సర్టిఫికెట్లు ఉన్న వారి నివేదికను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డ్‌పై పెట్టి అభ్యంతరాలు ఉంటే తెలియ చేయాలని కోరామన్నారు. గడువు పూర్తి కాగానే తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వివిధ వ్యవసాయ పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి ఓటర్లు తొలగించడం లేదన్నారు.ఫామ్-8 ద్వారా మార్పు చేర్పులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు గుర్తింపు కార్డ్ పంపిణీ జరుగుతున్నదన్నారు.స్వీప్ కార్యక్రమాల ద్వారా కార్యకలాపాలను విస్తృత పరిచామన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో యువతకు అవగాహన పరిచేందుకు ఈ ప్రాంత అంబాసిడర్‌గా పర్వతాల అధిరోహకులు మరిపెడ వాస్తవ్యులు యస్వంత్ తో ఆకర్షితమైన కార్యక్రమాలు రూపొందించి జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టి ఓటుహక్కు నమోదు చేయడమే గాక ఓటు హక్కు విశిష్టత తెలియపరుస్తున్నా మన్నారు.థర్డ్ జెండర్, హైరిస్క్ మహిళ మండలి సభ్యులకు సమావేశాలు ఏర్పాటు చేసి ఓటుహక్కు నమోదు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా పరిశీలకులు బాల మాయాదేవి మాట్లాడుతూ మృతుల ఓటర్ల పై దృష్టి పెట్టాలని వాస్తవ సమాచారంతోనే తొలగించాలన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అలివేలు, నరసింహారావు, స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పార్థివదేహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ నాయకులు



పెద్దవంగర, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): మండలంలోని అవుతాపురం గ్రామంలో తాండాల సలేంద్ర(55) అనారోగ్య కారణంతో మరణించారు, విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ భౌతికకాయనికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షలు బొమ్మెరబోయిన రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల స్వామీ,సుధాకర్, యూత్ అధ్యక్షలు ఏలేటి మధు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాశోజు సోమాచారీ, కళాకారుల అధ్యక్షలు గద్దల ఉప్పలయ్య, గద్దల వెంకన్న, మంకాల వెంకన్న, గద్దల సోమనర్సయ్యా, గద్దల వెంకన్న, గద్దల ఎల్లయ్య, గాదె రాజు, వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ గౌడ్, బొమ్మెరబోయిన రాజు, కాసోజు నర్సింహచారి, పాలబిందల సంపత్, సోమయ్య, చాట్ల లక్ష్మణ్, పగిడిపాల హరీష్, బొదేపల్లీ సందీప్, పాగిడీపాల గోపాల్, అర్యావైశ్య సంఘం జిల్లా ఇ.సి. బచ్చు ప్రభాకర్ పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతి తీసుకోవాలి



గార్ల, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): మండలంలో అన్ని గ్రామాలలోవినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసుకునే మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. వినాయక చవితి మండపాలను ఆర్గనైజింగ్ చేసేవారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## ఘనంగా జాతీయ ఇంజనీర్స్ డే




కురవి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): జాతీయ ఇంజనీర్స్ డేని కురవి మండలం సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ప్రధా నోపాధ్యాయులు (తెలుగు పండిట్ )చిన్నం ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. సెప్టెంబర్ 15 వ తేదీన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ని జాతీయ ఇంజనీర్స్ డేగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఒక సివిల్ ఇంజనీర్ గా, మైసూర్ రాజా దగ్గర దివాన్‌గా, మైసూర్‌లో గల కృష్ణరాజసాగర్ ఆనకట్ట నిర్మాణంలో చీఫ్ ఇంజనీర్‌గా, నిజాం నవాబు కాలంలో మూసీ నది వరదలను అరికట్టడానికి పథకాలను రూపొందించడం జరిగింది అని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె .అశ్మత్ పాషా, సంధ్యా రాణి, ఆర్. సురేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీల్యా నాయక్ తండా సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కురవి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): సీరోల్ మండలం భీల్యా నాయక్ తండా గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరీ చేయించిన 15 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఆత్మ మరిపెడ డివిజన్ ఛైర్మన్, టిఆర్ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య, టిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనునాయక్, ఉప సర్పంచ్ జాంలా నాయక్, సీరోల్ మండల సీనియర్ నాయకుడు తోట రమేష్, కొత్తూరు సి. గ్రామ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, కాంపల్లి గ్రామ ఉప సర్పంచ్ చంద్రయ్య, స్థానిక నాయకులు రెడ్డి, భావుసింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కురవి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): కురవి జిల్లాపరిషత్ సెకండరీపాఠశాలలో సత్యసాయి సేవాసమితి కురవి మండలశాఖ ఆద్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సత్యసాయిసేవా సమితి కురవి మండల కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సేవాసమితి బాద్యులు వేమిశెట్టి సంతోష్, పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం వహీద్, ఉపాధ్యాయులు వెంకన్న, కిష్టు తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టాలి

- చట్టపరంగా నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి
- నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ చంద్ర మోహన్



మహబూబాబాద్, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయాలని ఎస్పీ చంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారంనాడు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో పటిష్టంగా విధులు నిర్వహించాలని, అలాగే గణేష్ నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎస్పీ అధికారులను సిబ్బందిని కోరారు. అనంతరం జిల్లాలోని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసులను వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండిం గులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సమగ్ర విచారణ ద్వార నిందితులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల అభ్యర్ధనలు ఫిర్యాదులు సమాచారం సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరితగతిన న్యాయస్థానం ద్వార తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలని కోరారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలి అన్నారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేయాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాలు హాట్ స్పాట్‌గా గుర్తించి పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.బ్లూ కోలట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ బుక్‌ను తనిఖీ చేసేటట్లు చూసుకోవాలని సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా పట్టణాలలో గ్రామాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందు బాటులో తీసుకు రావాలని సూచించారు. జిల్లాలో సీసీ కెమెరాలను మరింత పెంచేందుకు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేల చూడాలని తెలిపారు. ప్రతి కేసులో నిందితులకు సంభందించి పాపిలాన్ డివైస్‌ను ఉపయోగించి ఫ్రింగర్ ప్రింట్ తీసుకోవాలని తద్వారా భవిష్యత్‌లో వారు ఏ నేరంలో పాల్గొన్న గుర్తించేందుకు సులభతరం అవుతుందని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అమౌంట్ బ్లాక్ అయిన పిర్యాదులను తప్ప నిసరిగా సైబర్ క్రైమ్ కేసు నమోదు చేయాలన్నారు. గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలో సైబర్, కమ్యూనిటీ పోలీస్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిం చాలని సూచించారు.ప్రతి ఒక్కరు క్రమశిక్షణను కలిగి ఉండాలని, బాధ్యతతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ సూచించారు. అనంతరం నెల్లికుదుర్ పోలీస్ పరిధిలో పోక్సో కేసులో నిందితునికి 20 సంవత్సరాలు శిక్ష పడేలా చేసి వారి వంతు సహాయ సహకారాలు అందించిన పీపీ మహబూబాబాద్ చిలకామురి సత్యనారాయణకి, అడిషనల్ పీపీ పద్మా కర్ రెడ్డికి ప్రశంసా పత్రాలు అందించి ఎస్పీ అభినందించారు. ఇలాగే సమన్వయంతో పని చేస్తూ మహబూబాబాద్ జిల్లాను నంబర్ వన్ స్థానంలో ఉంచాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పీపి జిల్లా కోర్టు చిలకమురి సత్యనారాయణ, అడిషనల్ పిపీ పద్మాకర్ రెడ్డి, అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు, మహబూబాబాద్ డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ, సీసీఎస్ డిఎస్పీ మోహన్ ఎస్.బి సీఐ రమాకాంత్,డిసిఆర్బి సీఐ శ్రీనివాస్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ నరేందర్,జిల్లా పరిధి సి.ఐలు అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, ఐటి డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభేరి సభ విజయవంతం చేయాలి

- డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు నెహ్రూ నాయక్
- ఘనంగా మాలోత్ నెహ్రూ నాయక్ జన్మదిన వేడుకలు



మరిపెడ, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే సోనియా గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ అన్నారు. కాంగ్రెస్ మరిపెడ బాధ్యుడు కోట వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలో మాలోత్ నెహ్రూ నాయక్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అథితిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎ న్నికల్లో డోర్నకల్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అంతా కలిసి సమిష్టిగా కృషి చేయాలన్నారు. టికెట్ తనకు లేదా రాంచందర్ నాయక్ ఇద్దరిలో ఒక్కరికే వస్తుందని, కొత్తగా వచ్చే వారికీ ఛాన్స్ ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చే పథకాలకు సంభందించి సోనియా డిక్లరేషన్ చేయనున్నారన్నారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు భహిరంగ సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట డీసీసీ అధ్యక్షుడు భరత్ చంద్రా రెడ్డి, జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ, కొండెం దశరథం, దంతాలపల్లి, కొరివి, నర్సింహులపేట, చిన్నగూడూర్, డోర్నకల్ మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ఆరు మండలాల సోషల్ మీడియా ఇంచార్జిలు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ మహిళ విభాగం జిల్లా కన్వీనర్‌గా పార్వతి రమేష్ నాయక్



మరిపెడ, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): బిఎస్పీ మహిళ విభాగం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్‌గా మరిపెడ మండలంలోని వెంకట్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ ను నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ గతంలో బిఎస్పీ మహిళ విభాగం మరిపెడ మండల కన్వీనర్‌గా, ప్రస్తుతం బిఎస్పీ మహిళ విభాగం డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తు పార్టీ నిర్మాణంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతంకోసం చురుకుగా పనిచేస్తున్నందుకు జిల్లా మహిళ కన్వీనర్ గా నియమించినట్లు తెలిపారు.ఈసందర్బంగా బిఎస్పీ మహిళ జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నాకు జిల్లా కన్వీనర్ గా అవకాశం కల్పించిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి, నా నియమానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా,అసెంబ్లీ మరియు వివిధ మండలాల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మహిళ విభాగ రాష్ట్ర ఇంఛార్జి శీలం అనిత రెడ్డి, రాష్ట్ర మహిళ వి భాగ కన్వీనర్ నర్రా నిర్మలకు, అలాగే ఉత్తర తెలంగాణ మహిళ విభాగ కన్వీనర్ అక్కినపల్లీ శిరీషకు, వరంగల్ జోనల్ మహిళ విభాగ కన్వీనర్ అడ్లురి పద్మకు ప్రత్యేకముగా ధన్యవాదములు తెలిపారు. డోర్నకల్‌లో తనతో పాటు పని చేస్తు చేదోడు వాదోడుగా ఉంటున్న జిల్లా మహిళ విభాగ కో కన్వీనర్ నవత, దంతాల పల్లీ మహిళ విభాగ కన్వీనర్ దర్శణాల మమతకు, మరిపెడ మండల మహిళ విభాగ కన్వీనర్ లు జినక సువార్తకు, చిత్రాల శిరీషకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జిల్లాలో మహిళ విభాగ నిర్మాణంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిలలో పూర్తి కమిటీలు వేస్తు అందరికి అందుబాటులో ఉంటూ అందరిని కలుపుకొని నిరంతరం ఉద్యమిస్తానని అన్నారు.అలాగే పార్టీ నిర్మాణంలో భాగముగా బూత్ కమిటీ లను బలోపేతం చేసి డోర్నకల్ గడ్డ బహు జనుల అడ్డ అని నిరూపించి దొరల గడిలలో బంది అయిన బహుజన నాయకులను విముక్తి చేస్తాము అని తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- మంత్రి చొరవతో హాస్పిటల్ మంజూరు
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య



పెద్దవంగర, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పడిన మండలానికి కోటి 43 లక్షల రూపాయలతో పిహెచ్ సి హాస్పిటల్ మంజూరు చేసినందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో హాస్పిటల్ మంజూరుతో పాటు ఎంపీడీవో కార్యాలయానికి రెండు కోట్ల 25 లక్షల రూపాయల ప్రతిపాదనను పంపించడం జరిగిందని, త్వరలోనే ఉపాధి హామీ కూలీలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా లంచ్ బాక్స్‌లను, వాటర్ బాటిల్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ ఛైర్మన్ రామచంద్రయ్యా శర్మ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరిరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మరియు పాక్స్ డైరెక్టర్ బానోత్ వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ ఛైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, సర్పంచులు చింతల భాస్కర్, కేతిరెడ్డి దీపిక, గాజుల శోభ, నాయకులు సలిదండి సుధాకర్, దుంపల సమ్మయ్య, రెడ్డబోయిన గంగాధర్, ఆరుట్ల వెంకటరెడ్డి, లింగమూర్తి, వెంకటరామయ్య, రాసాల సమ్మయ్య, గాజుల ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



మహబూబాబాద్ సెప్టెంబర్: 15, (మనం న్యూస్): సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారినీ ఆదుకుంటున్నాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు 4,71,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రాజీనామా చేసి 30 మంది ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. స్వయంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమాన ఆదరణ కల్పిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం పై నమ్మకం ఉంచి వివిధ పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ భారాస పార్టీ నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నెహ్రూ నాయక్ జన్మదిన వేడుకలు



కురవి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): కురవి కాంగ్రెస్ మండల బాధ్యులు వద్దుల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా కురవి భద్రకాళి సమేత వీరభద్ర స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ ఛైర్మన్, డోర్నకల్ నాయకులు మాలోత్ నెహ్రూ దేవాలయ ఆవరణంలో కేకే కట్ చేశారు. ఈ సందర్భంగా మాలోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతు నా పైన ఇంత ప్రేమ చూపిస్తున్న నా కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒకరు కలిసి కట్టుక పని చేసి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కురవి మండల నాయకులు ఎడ్ల వెంకన్నా, శ్యామల శ్రీనివాస్, మాలోత్ హరిలాల్, బాదే వీరభద్రం, ముత్తిలింగామ్, వీరన్న, అఖిల్, లక్ష్మయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుగులోత్ నవీన్, సాయి, నితిన్, మహేందర్, అభిమానులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెట్ పరీక్ష

- పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల లక్ష్మీదేవిపల్లి మండలం, కృష్ణవేణి జూనియర్ కళాశాలలో టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ అర్హతకు నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు చెప్పారు. జిల్లాలో పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొదటి పేపర్ కు 8717, రెండో పేపర్‌కు 6661 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా మొదటి పేపర్‌కు 7307 మంది హాజరు కాగా 1410 మంది గైర్హాజరయినట్లు చెప్పారు. అలాగే రెండో పేపర్ కు 6661 మంది హాజరుకావాల్సి ఉండగా 6131 మంది హాజరయ్యారని, 530 మంది గైర్హాజరయినట్లు చెప్పారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పరీక్ష సజావుగా, సక్రమంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంతంగా నిర్వహించుటలో భాగస్వాములైన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా వ్రాయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో 37 కేంద్రాలలో పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మొదటి పేపర్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో పేపర్ 2.30 నుంచి 5 గంటల వరకు నిర్వహించడం జరిగిందని చెప్పారు. మొదటి పేపర్‌కు 37 కేంద్రాలు, రెండో పేపర్‌కు 29 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థుల హాజరు వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసు కున్నారు.

## ప్రశాంతంగా టెట్ పరీక్ష

- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 15, (మనం బ్యూరో) : జిల్లాలో శుక్రవారం ఉపాధ్యాయ అర్హత (టెట్) పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా జరిగిన పరీక్షలకు ఉదయం 54, మధ్యాహ్నం 45 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసి, పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉదయం సెషన్ పరీక్షకి 12923 మంది అభ్యర్థులకు గాను 10465 (80.98%) హాజరయ్యారు. 2458 (19.02%) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 10480 మంది అభ్యర్థులకు గాను, 9528 (90.92%) హాజరుకాగా, 952 (9.08%) మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం ఆర్జేసి డిగ్రీ కళాశాల, రికాబ్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు.

## చంద్రబాబుపై రాజకీయ వేధింపుల కేసులు సరికాదు

- అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట, సెప్టెంబర్ 15, (మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై ఏపీ ప్రభుత్వం రాజకీయ వేధింపుల కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో కక్షపూరిత కేసులు సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప రాజకీయంగా వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. చంద్రబాబు పట్ల ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తున్నానని తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పైన, ఆయన కుటుంబ సభ్యుల పైన ప్రతిపక్షాలు నానా రకాలుగా మాట్లాడుతూ ఇష్టానుసారంగా ఆరోపణలు, విమర్శలు చేస్తున్నా ఎక్కడ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం లేదన్నారు. ఏపీలో మాత్రం ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దారుణం అన్నారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట వరం


- చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



కరకగూడెం, సెప్టెంబర్ 15, (మనం న్యూస్) : అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు చేతుల మీదుగా ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన టి. హేమాచారికి మంజూరైన సుమారు 60 వేల రూపాయల విలువగల సీఎం సహాయ నిధి చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. సీఎం సహాయ నిధి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. నిరుపేద కుటుంబాల వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతను అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లెనిన్, పి. సాయి, పాల్గొన్నారు.

## రేగులచెలక పంచాయతీకి రాష్ట్ర స్థాయి అవార్డు

- అభినందించిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, సెప్టెంబర్ 15, (మనం బ్యూరో) : స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ -2023 క్రింద గ్రామ పారిశుద్ధ్యం, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, ఓడిఎఫ్ సుస్థిరత, ఓడిఎఫ్ ప్లస్ అమలులో రేగులచెలక గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియాల చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని క్యాంపు కార్యాలయంలో డిఆర్డీఓ విద్యాచందన, డిపిఓ అప్పారావు, రేగులచెలక గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్లపాటి రామారావు, ఉప సర్పంచ్ నున్నా వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మెన్ నున్నా శ్రీనివాస్ రావు, పంచాయితీ కార్యదర్శి సంగీతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అవార్డు గ్రహీతలను, అధికారులను శాలువలతో సత్కరించి, అభినందించారు.

# పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకే గృహలక్ష్మి

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ



ఖమ్మం, సెప్టెంబర్ 15, (మనం బ్యూరో) : పేద వాడి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకంను తీసుకువచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథక ఖమ్మం కార్పొరేషన్‌లోని 2, 3, 4, 8, 26వ డివిజన్లు, రఘునాధపాలెం మండలం బూడిదంపాడు, ఈర్లపుడి గ్రామాల లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంజూరు పత్రాలు అందజేసి, గృహాలక్ష్మి పథక మంజూరు పంపిణి కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు ఖమ్మం నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు అదనంగా గృహాలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలం ఉన్న వారికి తమ సొంత ఇంటి కల ను నెరవేర్చామని అన్నారు. ఇప్పటికే వైఎస్ఆర్ నగర్‌లో 230 ఇల్లు, టేకులపల్లిలో 2వేల ఇల్లు ఒకే సముదాయంలో నిర్మించి గేటేడ్ కమ్యూనిటీ తరహాలో అద్భుతంగా ఇల్లు నిర్మించి ఇచ్చామని అన్నారు. రామన్నపేట, వైఎస్సార్ నగర్, అల్లిపురంలలో నిర్మాణం జరుగుతున్నాయని వాటికి కూడా అర్హులైన పేదలకు పూర్తి పారదర్శకంగా అందిస్తామన్నరు. గడచిన అతితక్కువ సమయంలో నగరంలో 5వేల మందికి ఇల్లు నిర్మించామని, 4వేల మందికి జీవో నెం.58 ద్వారా పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చామని అన్నారు. గృహలక్ష్మి పథకం పేదల కుటుంబాలను మెరుగుపరచడానికి, వారికి భద్రత, స్థిరత్వ భావనను అందించడానికి సహాయపడుతుందని, ఈ పథకం ద్వారా నిర్మాణ రంగంలో ఉద్యోగాలను సృష్టించడం ద్వారా పేదలకు పనులు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూడా మెరుగు పడుతుందని మంత్రి తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.12,000 కోట్లు వెచ్చించి మొత్తం 4 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంకు 3వేల ఇళ్లను నిర్మించనున్నామని, ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 4వేల ఇళ్లకు దరఖాస్తులు రాగా ఇప్పుడు రెండు వేల ఇళ్లకు మంజూరు పత్రాలు అందిస్తున్నామని, రెండవ విడతలో మళ్ళీ మిగిలిన రెండు వేల ఇళ్లను కూడా అందిస్తామని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. గృహలక్ష్మి పథకం మంజూరైన లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయా పత్రాలను మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు కట్టుకోవాలనే కల ఉంటుందని అన్నారు. గతంలో ఇండ్ల స్థలాలు అసైన్డ్ చేసినట్లు, 3 వేల మందికి జీవో 58 క్రింద పట్టాలు అందజేసినట్లు ఆయన అన్నారు. జిల్లాకు 15500 గృహాలక్ష్మి ఇండ్లు మంజూరు అయినట్లు, ప్రతి నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు ఉన్నట్లు, దీనిక్రింద ప్రతి లబ్ధిదారునికి ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మంజూరు పత్రాలు పొందిన వారు వెంటనే మంచిరోజు చూసుకొని పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. బేస్ మెంట్ వరకు లక్ష, రూఫ్ లెవల్ వరకు వస్తే మరో లక్ష, పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు గృహాలక్ష్మి క్రింద అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అర్డిఓ జి. గణేష్, తహశీల్దార్ స్వామి, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జడ్పిటిసి ప్రియాంక, ఖమ్మం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయభేరిలో ఖమ్మం సత్తా చాటుదాం

- సోనియమ్మకు నీరా'జనం' పలుకుదాం
- తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు
- పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం



ఖమ్మం, సెప్టెంబర్ 15, (మనం న్యూస్) : కేసీఆర్ పునాదులు కదిలించే విజయభేరి సభకి భారీగా తరలివెళ్లి సోనియమ్మకు నీరా'జనం' పలికి ఖమ్మం సత్తా చాటుదామని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాల్లో భాగంగా ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విజయభేరి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వస్తున్న సందర్భంలో సభకు భారీగా తరలివెళ్లి విజయవంతం చేయాలనే సద్దుదేశ్యంతో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మువ్వా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కోసం చారిత్రక డిక్లరేషన్స్ ప్రకటించనున్న సోనియమ్మ సభకు మనమందరం వేలాదిగా తరలి వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సభకు ఒక్క రోజు ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని నగరంలోని ఆయా డివిజన్లు, రఘునాథపాలెం మండలంలోని బాధ్యులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనానికి ఈ సభ పునాదిగా మారనుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా సీఎం కేసీఆర్ పాలనపై ఇదే సభలో ఛార్జిషీట్లు విడుదల అవుతాయని తెలిపారు. సోనియాగాంధీ ప్రకటించే డిక్లరేషన్ అమలు గ్యారంటీ కార్డును ఇంటింటికి అందించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే పనులెంటో మనం వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కావున నియోజకవర్గంలోని ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, అభిమాని ఈ సభకు రావాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఎండీ ముస్తఫా, కొప్పెర ఉపేందర్, రామ్మూర్తి, తమ్మిన్ని నాగేశ్వరరావు, మియాభాయ్, ఇమామ్ భాయ్, నగర ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, ఎంపీటీసీ అశోక్, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, రమాదేవి ఉన్నారు.

# వైద్య రంగానికి పెద్దపీట

- ప్రయివేట్‌కు ధీటుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సౌకర్యాలు
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, సెప్టెంబర్ 15, (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేసి వైద్య విద్యలో సిఎం కేసీఆర్ నవశకానికి నాంది పలికారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలో 9 నూతన వైద్య కళాశాలలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. నూతన వైద్య కళాశాలల్లో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఉండగా, ఖమ్మం వైద్య కళాశాల లెక్చర్ హాల్ నుండి మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఒకేరోజు 9 ప్రభుత్వ నూతన మెడికల్ కళాశాలలలో తరగతులు ప్రారంభించి ముఖ్యమంత్రి కెసిఆర్ తన మార్కును చూపించారన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగామ, కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాలలలో తరగతులను సీఎం కేసీఆర్ ప్రారంభించారని ఆయన అన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో జిల్లాలో కలిగే ప్రయోజనాలను, మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉండే హాస్పిటల్లో అందే వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాలు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.166 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. పాత కలెక్టరేట్, పౌరసరఫరాలు, ఈవిఎం గోడౌన్, గిరిజనాభివృద్ధి, రోడ్లు భవనాల శాఖల భవనాలను రెన్నోవేషన్ చేపట్టి, రూ. 8.5 కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్లు, మ్యూజియం, బయో కెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంఫిబియా ల్యాబ్‌లు, డిసిక్షన్ హాల్, లెక్చర్ హాళ్లు, బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, బాలికల హాస్టళ్లగా అద్భుతంగా సకల సౌకర్యాలతో తీర్చిదిద్దామన్నారు. గతంలో రాష్ట్రంలో కేవలం 3 మెడికల్ కాలేజీలు ఉంటే, నేడు తెలంగాణ లో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 26 వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఏటా 10 వేల మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణ వైద్య రంగానికి వేదికగా నిలువనుందన్నారు. ప్రైవేటు మెడికల్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ వైద్య కళాశాలలో సదుపాయాల కల్పన చేయడం జరిగిందని మంత్రి వివరించారు. విద్యార్థులు తమ కోర్స్ ను పట్టుదల, అంకితభావంతో పూర్తి చేసి తల్లిదండ్రుల కల నెరవేర్చి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. వైద్యులను ప్రజలు దేవునిలో పోలుస్తారని, విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తరువాత భాద్యతగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య విద్యలో చేరిన తొలి బ్యాచ్ విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ కళాశాల మంజూరు చేసి ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జిల్లా ప్రజల తరుపున మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పూసుగూడెం సర్పంచ్, అధికారులను సన్మానించిన కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 15, (మనం ప్రతినిధి): స్వచ్ఛసర్వేక్షణ్‌లో ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామ పంచాయతీ రాష్ట్రస్థాయిలో పురస్కారం సాధించడం పట్ల కలెక్టర్ డాక్టర్ ప్రియాంక హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు నుండి అవార్డు స్వీకరించిన అధికారులు, సర్పంచ్ లను శుక్రవారం ఐడిఓసిలో కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్నారని కలెక్టర్ చెప్పారు. పూసుగూడెం గ్రామ పంచాయితీ ఓడీఎఫ్ ప్లస్ సాధించుట, విలేజ్ సెల్ఫ్ అసెస్ మెంట్ పక్కాగా చేయడం ద్వారా రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించినట్లు చెప్పారు. ఇంకుడు గుంతల నిర్మాణం, నిర్వహణ, డంపింగ్ యార్డు నిర్వహణ, శ్మశానవాటిక నిర్మాణం, నిర్వహణ, గ్రామ పరిశుభ్రం, సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామంలో పచ్చదనం పెంచడానికి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు బావున్నాయని, బాగా చేస్తున్నారని అభినందించారు. సర్పంచ్, కార్యదర్శి సమన్వయంతో గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ లో గురువారం జరిగిన అవార్డుల ప్రదానంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా జరిగిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సీఈఓ విద్యాలత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ లక్ష్మయ్య, సర్పంచ్ బాణోత్ విజయ, కార్యదర్శి శ్రీను అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మధుసూధన్ రాజు, డీపీఓ రమాకాంత్, ఎంపీడిఓ శ్రీనివాస్, ఎంపిఓ లక్ష్మయ్య, సర్పంచ్ విజయ, కార్యదర్శి శ్రీను, స్వచ్ఛ భారత్ మిషన్ సిబ్బంది రేవతి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం

- అంబరాన్నంటిన ఇంజనీర్స్ డే సంబరాలు



ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్) : ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈసీఈ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు పవిత్ర, త్రివేణి, మహేశ్వరి, అంతుల్ నూర్ రూపొందించిన ఆదిత్య ఎల్1 చంద్రయాన్ -3 నమూనాను ప్రదర్శించారు. సిఎస్సి, సిఎస్ఎం, ఏఐడి ఫైనల్ ఇయర్ విద్యార్థినుల కీర్తి, ఫర్దోజ్, రిషిత, తేజశ్రీ, దీప్తి, భవ్య చే 7 యాప్స్ ను (బర్త్డేయాప్, తర్టిల్ యాప్, డిజిటల్ క్లాక్ యాప్, ఫాంట్ ఏ యాప్, సాంగ్ యాప్, చాట్ బొట్ యాప్, క్విజ్ అప్లికేషన్ యాప్) లను ప్రదర్శించారు. అధ్యాపకుల తోడ్పాటుతో విద్యార్థినులు రచించిన 'ప్రజ్ఞ మానస్' కళాశాల సంచికను కళాశాల చైర్మన్ ఆవిష్కరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలకు రూపం దాల్చిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఇంజనీర్లందరి కృషిని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం ఇంజనీర్స్ డే జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కల్చరల్ ఇంఛార్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి



ఖమ్మం, సెప్టెంబర్ 15, (మనం బ్యూరో) : పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ చాంబర్లో మట్టి గణనాధులనే నెలకొల్పుకోవాలని సందేశాన్నిస్తూ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన అవగాహన గోడ పత్రికను జిల్లా పర్యావరణ అధికారి బి. రవీందర్తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలందరూ మట్టి గణపతులనే ప్రతిష్టించి, పిఓపి విగ్రహాలను తగ్గించాలని సూచించారు. తద్వారా జల వనరులు, చెరువులు కాలుష్యం కాకుండా నివారించగలుగుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తలెఇపారు. దీనిలో భాగంగా ఈ నెల 18న వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, పిఓపి ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్ గుప్తా

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): నగరంలో పలు అభివృద్ధి పనులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 15వ డివిజన్ నిజాం కాలనీలో కోటి రూపాయలతో చేపట్టని రోడ్లు, డ్రైనేజి పనులను, 25వ డివిజన్ కోటగల్లీ మార్కండేయ మందిరం వద్ద కోటి రూపాయలతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజి పనులను ప్రారంభించారు. అనంతరం 21వ డివిజన్ పి అండ్‌టి కాలనీలో, 20వ డివిజన్ బ్యాంక్ కాలనీలో రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించారు. 20వ డివిజన్ బ్యాంకు కాలనీ లో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. అనంతరం గణేష్ గుప్తా మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. మౌళిక సదుపాయాలకు పెద్ద పీట కల్పిస్తూ ప్రతి డివిజన్‌కు కోటి రూపాయలు టియుఎఫ్ఐడిసి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి డివిజన్‌లో అంతర్గత రోడ్లు,మురుగు కాలువలు,కల్వర్టులు నిర్మిస్తున్నామని ఆయన తెలియజేశారు. నిజామాబాద్ నలుదిక్కుల విశాలమైన రోడ్లు, ఆకర్షణీయమైన సెంటర్ మీడియన్లు నిర్మించామని ఆయన అన్నారు. నగరం





సేఫ్ సిటీ కావడంతో అనేక అంతర్జాతీయ కంపెనీలు నిజామాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నాయన్నారు. ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేందుకు ఆలయాలు పున:నిర్మిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నగర ప్రజల సౌకర్యార్థం సమీకృత మార్కెట్‌లు నిర్మిస్తున్నామని ఆయన సూచించారు. నగర ప్రజలు ఆహ్లాదకరమైన వాతరణంలో సేద తీరేందుకు ప్రభుత్వ స్థలాలలో పార్కులు నిర్మించామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగర ప్రజలకు మరిన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,మాజీ నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాజీ మేయర్ ఆకుల సుజాత, సిర్ప రాజు, యెనుగందుల మురళి, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్, 15వ డివిజన్ కార్పొరేటర్ ముచుకుర్ లావణ్య నవీన్, నాయకులు జావీద్,25వ డివిజన్ కార్పొరేటర్ సిరిగాధ ధర్మపురి,కో అప్షన్ మెంబర్ అంతరెడ్డి లత దేవేందర్ రెడ్డి,నాయకులు చింతకాయల రాజు, కస్తూరి గంగ రాజు, పాలకొండ నర్సింగ్ రావు, తుమ్మ నాగభూషణం, శివ ప్రసాద్,సాప మోహన్,కృష్ణ రెడ్డి,21వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి నర్సుభాయి సూరి,20వ డివిజన్ కార్పొరేటర్ న్యాలమ్ రాజు, బిఆర్ ఎస్ నాయకులు నాయిని సుజన్, యెండల ప్రసాద్,యెండల ప్రదీప్, గోపరి లక్ష్మణ్, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి కమిటీ సమావేశం



భీంగల్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగలు పురస్కరించుకొని మోర్తాడ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలువాలని, ఎవ్వరూ అల్లర్లకు, గొడవలకు పాల్పడద్దన్నా. మండప నిర్వాహకులు సూచనలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై అనిల్ రెడ్డి, తహసీల్దార్, విద్యుత్ శాఖ ఏఈ, ప్రజాప్రతినిధులు, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ప్రగతి శీల మహిళా సంఘం



బోధన్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తోన్న టీచర్లు, హెల్పర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతి శీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు నాగమణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడిల సమ్మె 5వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఆమె అంగన్‌వాడీల సమ్మె కు సంఘీభావాన్ని తెలియజేశారు. అనంతరం నాగమణి మాట్లాడు తూ అంగన్వాడి టీచర్లకు,హెల్పర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స మాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కలిగించాలన్నా రు. సమ్మె వలన గర్భిణీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందక ఇబ్బందుల పాలవుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారి సమస్యలపై చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారు చేసే పోరాటానికి ప్రగతిశీల మహిళా సంఘం అన్ని విధాలుగా వారికి మద్దతునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కోశాధికారి బీ పాషా బేగం, లక్ష్మీబాయి, లక్ష్మి, అనిత, అంజలి షాహీన్ బేగం, ముంతాజ్ బేగం, తపస్సు బేగం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసిన బిజెపి నాయకులు



బోధన్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): నియోజకవర్గంలో ఓటరు నమోదుపై రీ-వెరిఫికేషన్ జరపాలని,అదేవిధంగా ఇప్పటికే నమోదైన ఓట్ల విషయంలో ప్రత్యేక అధికారిని నియమించి పరిశీలన జరపాలని కోరుతూ బిజెపి నాయకులు ప్రధాన ఎన్నికల అధికారిని కోరారు. శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో బోధన్ బిజెపి నాయకులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ను కలిసి ఫిర్యాదు చేశారు.బిజెపి నాయకుల ఫిర్యాదు పట్ల సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఐఏఎస్ అధికారి క్రిస్టినా జెడ్ చోంగ్థు ను ప్రత్యేక అధికారిగా నియమించి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తామని ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హామీ ఇచ్చినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి అర్వింద్ తో పాటు ఎలక్షన్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్ మర్రి శశిధర్ రెడ్డి,మేడపాటి ప్రకాశ్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ అడ్వొకేట్ ఆంటోని రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి సుమన్‌రావుకు పరాభవం

- వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి రాకుండా అడ్డుకున్న ప్రిన్సిపాల్



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా వైద్యాధికారి సుమన్‌రావుకు ఘోర అవమానం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో కృతజ్ఞత ర్యాలీ, సభ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లా వైద్యాధికారితో పాటు 200మంది వైద్య సిబ్బంది కళాశాలకు వెళ్లారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది జిల్లా వైద్యాధికారిని అడ్డుకొని లోనికి రానివ్వలేదు. దీంతో అసహనానికి గురైన సుమన్‌రావు అక్కడినుండి వెళ్లిపోయారు. మంత్రి కేటీఆర్ ఎప్పుడు జిల్లాలో పర్యటించిన సామాన్య ప్రజలు కలవడం కష్టతరంగా ఉంటున్న ఘటనలు చోటుచేసుకుంటుండగా, జిల్లా వైద్యాధికారికి కూడా ప్రారంభోత్సవ వేడుకల్లో ప్రవేశం దొరకకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్ర ఏర్పాటుకు స్థల పరిశీలన

- కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): పట్టణంలో మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్, దొరగారిపల్లె ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. శు క్రవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మండల తహసీల్దార్ భోజన్నతో కలిసి మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ పరధిలో మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నపిల్లలు, వయోవృద్ధుల ఉల్లాసం కొరకు మున్సిపాలిటీలలో పార్కుల ఏ ర్పాటులో భాగంగా మంచిర్యాల మున్సిపాలిటీలోని రాముని చెరు వు, రామ్నగర్ ప్రాంతాలలో చేపట్టిన పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల నిర్వహణపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికా రులు, సంబంధిత పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): టెట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ ఎస్.వీ కళాశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరు తెన్నులను నిశితంగా పరిశీలన జరుపుతూ, చీఫ్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనలను పాటిస్తూ, సమయానుసారంగానే ప్రశ్నాపత్రాల బండిళ్లను తెరిచారా అని ఆరా తీశారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాపీయింగ్ కు అవకాశం లేకుండా రెండవ సెషన్ టెట్ పరీక్ష కూడా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పరిశీలించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా అధికారుల దృష్టికి తేవాలని చీఫ్ సూపరింటెండెంట్ కు సూచించారు.

## మట్టి గణపతులను పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ప్రతిష్టించి, వినాయక చతుర్థి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సుభాష్ నగర్ లోని జిల్లా పరిషత్ కూడలి వద్ద మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు చెరువు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ హితం కోసం మట్టి విగ్రహాల వినియోగం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో కూడిన విగ్రహాల వల్ల అనేక పర్యావరణానికి హాని చేకూరుతుందని, విగ్రహాలను నిమజ్జనం చేసే నీరు కలుషితం అవుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా మట్టి విగ్రహాలను రూపొందిస్తూ ప్రజలకు పంపిణీ చేస్తుండడం అభినందనీయమని అన్నారు. ప్రజలు కూడా పర్యావరణ హితం కోసం మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ ఆఫీసర్ లక్ష్మణ్ ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, నర్సయ్య, వయోజన విద్యా శాఖ అధికారి ఆనంద్, పొల్యూషన్ బోర్డు కార్యాలయ సిబ్బంది మానస, తిరుపతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే ఓదేలు

- పది రోజుల ఉత్కంఠకు తెర



మందమర్రి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): సీనియర్ నాయకులు, చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పది రోజుల ఉత్కంఠకు తెరదించి, శుక్రవారం కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం హైద్రాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షములో ఓదెలు అతని సతీమణి భాగ్యలక్ష్మి హస్తం తీర్థం పుచ్చుకోవడం విశేషం.గత పది రోజుల నుంచి మాజీ ఎమ్మెల్యే ఓదెలు బిఆర్ఎస్‌ను వీడుతున్నారని నియోజకవర్గంలో పుకార్లు రావడం జరిగింది.కొద్ది రోజుల పాటు బీజేపీలో చేరుతున్నారని గుసగుసలు జరిగాయి.బీజేపీ లో టికెట్ మాట ఇవ్వలేమని, పార్టీలోకి వస్తే తీసుకుంటామని బీజేపీ పెద్దలు ఖరాకండిగా చెప్పడం జరిగింది.దింతో ఓదెలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా మంతనాలు జరిపినట్టు తెలిసింది. తెలంగాణా ఉద్యమకాలం నుంచి నాటి టిఆర్ఎస్‌లో ఉంటూ కెసిఆర్‌కు చాలా దగ్గర గా ఉండేవాడు. 2018 ఎన్నికల్లో స్థానికుడైనా తనకు కాకుండా అప్పటి పెద్దపల్లి మాజీ ఎంపి బాల్క సుమన్ కు పార్టీ తరపున చెన్నూరు టికెట్ కేటాయించడంతో ఖంగు తిన్నారు. దీంతో ఆయనతోపాటు ఆయన సతీమణి జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మిలు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కానీ అనతి కాలంలోనే అణచివేతకు గురై మళ్ళీ టిఆర్ఎస్ గూటికే చేరి వారు ఇరువురు పార్టీలో కొనసాగుతున్నారు. కానీ సిట్టింగ్ లకే తిరిగి టికెట్లు ఇచ్చి బాల్క సుమన్ ను రంగంలోకి దింపనున్నట్లు ప్రకటించడంతో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పతనమే లక్ష్యంగా నిలిచేందుకు సిద్ధమయ్యారు. రాజకీయ వేదిక గా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు.

## విజయభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ




కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 15, (మనం న్యూస్): ఈ నెల 17న సోనియా గాంధీ ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగులపాటి రమ్యారావు ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను పార్టీ సేవాదళ్ జిల్లా చైర్మన్, ఉత్తర తెలంగాణ ఇంఛార్జి ముస్తాక్ అహ్మద్ చేతుల మీదుగా శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమ్యారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత సోనియమ్మ ముఖ్య అతిథిగా పాల్గొననున్న విజయభేరి సభను విజయవంతం చేయాలని ప్రజలను, కార్యకర్తలను కోరారు. ఈ సభ విజయవంతం ద్వారా రాష్ట్రంలో రాబోయేది సోనియమ్మ కలలు కంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుండెల్లో గుబులు పుట్టేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు, రాష్ట్ర నాయకులు పొన్నం మధు, నాయకులు నాగరాజు, వెంకట రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు హెల్మెట్‌లు తప్పనిసరి

- బయటకు వెళ్తే తప్పకుండా హెల్మెట్ ధరించాలి
- ప్రజాసేవ చేయడమే మనకోసం కేఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం
- ఫౌండేషన్ ఛైర్మన్ కోమటిరెడ్డి రజినీకాంత్‌రెడ్డి

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్: రోడ్డు ప్రమాదాల వల్ల నేడు ఎంతో మంది మృతి చెందుతున్నారని, యువత హెల్మెట్ ధరించకుండా వానాలు నడుపుతూ తమ ప్రాణాలను కోల్పోవడం బాధాకరమని మన కోసం కేఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కోమటిరెడ్డి రజినీ కాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో 180 మందికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై చాలా మంది దుర్మరణం పాలవుతున్నారని, రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల అన్ని రకాలుగా మంచిదని, ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు ఇంటి పెద్దలు తమ పిల్లలకు హెల్మెట్‌లు లేకుండా బయటకు వెళ్తే వారికి బైక్‌లను కూడా ఇవ్వద్దన్నారు. దుబ్బాక మండలంలో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే మన కోసం కేఆర్ఆర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఒక మంచి లక్ష్యంతో స్థాపించిన ఫౌండేషన్ ప్రజలకు అన్ని రకాలుగా ఉపయోగపడే ఏదైనా చేయాలనే లక్ష్యంతో ఉచితంగా హెల్మెట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దుబ్బాక మండలంలో పలు గ్రామాల్లో హెల్మెట్‌ల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. ఇచ్చిన హెల్మెట్‌లను ఇంట్లో పెట్టకుండా వాటిని వినియోగించినపుడే నిజమైన ఫలితం దక్కుతుందన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని ఆంజనేయ దేవాలయానికి విరాళంగా రూ. 1 లక్ష అందిస్తానని హామీనిచ్చారు. ఇదే కాకుండా గ్రామాభివృద్ధికి ఏవిధమైన సహాయ సహకారాలు కావాలంటే ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే బ్లడ్ డొనేషన్, దేవాలయాలకు విరాళాలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ముందుముందు మరిన్ని కార్యక్రమాలు కూడా చేపడుతామని ఆయన తెలిపారు. అనంతరం దుబ్బాకకు చెందిన సీనియర్ జర్నలిస్టు కాల్వలింగం మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అప్పనపల్లి సర్పంచ్ దుపంటి పోశాద్రి, ఎంపిటిసి చిర్ర యాదగిరి, దౌల్తాబాద్ సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, పగడాల నరేందర్, మూర్తి కర్ణాకర్‌రెడ్డి, కొండి రాజు, గూడ రాజిరెడ్డి, తిరుపతి, కొండి మైసిరెడ్డి, కొండల్, అనిల్‌రెడ్డి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యవిద్యలో నవశకం..




హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన దినం ఇది. ఒకే సారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం.. సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతి భవన్ నుంచి వర్చువల్ విధానంలో 9 మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొంటుంటాం. కానీ ఈ కార్యక్రమం చాలా ఆత్మసంతృప్తి కలిగే గొప్ప సన్నివేశం. ఎందుకంటే పరిపాలన చేతకాదు అని ఎగతాళి చేసిన పరిస్థితులను చూశాం. అటువంటి తెలంగాణలో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ సంవత్సరంలో దాదాపు 24 వరకు చేరుకున్నాం. గతంలో ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే.. ఇవాళ ఆ సంఖ్య 26కు చేరింది. వచ్చే విద్యా సంవత్సరానికి 8 కాలేజీలు నూతనంగా ప్రాంరంభం కాబోతున్నాయి. వీటికి కేబినెట్ ఆమోదం కూడా లభించిందని సీఎం కేసీఆర్ తెలిపారు. 2014లో 2850 మెడికల్ సీట్లు ఉంటే 2023 నాటికి 8515 మెడికల్ సీట్లు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాఖ మంత్రి, కార్యదర్శిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. 85 శాతం మెడికల్ సీట్లు తెలంగాణ బిడ్డలకే దక్కాలని పటిష్టంగా పోరాటం చేసి హైకోర్టులో విజయం సాధించాం. అది గొప్ప విజయం. ప్రయివేటు, గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ద్వారా సంవత్సరానికి 10 వేల మంది డాక్టర్లను ఉత్పత్తి చేయబోతున్నాం అని కేసీఆర్ పేర్కొన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే, రోగ నిరోధక శక్తి ఉండాలంటే.. తెల్ల రక్త కణాలు ఏ విధంగా పని చేస్తాయో.. తెలంగాణ ఉత్పత్తి చేయబోయే తెల్ల కోట్ డాక్టర్లు రాష్ట్రానికే కాదే.. దేశ ఆరోగ్య వ్యవస్థను కూడా కాపాడుతారని కేసీఆర్ వివరించారు. ఇందులో ఎవరికి సందేహం లేదు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. విద్యుత్ రంగంతో పాటు సాగు, తాగునీటి రంగంలో అద్భుతాలు సాధించాం. దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగాం. గంజి కేంద్రాలతో విలసిల్లిన ఉన్న పాలమూరు జిల్లాలో ఇప్పుడు వ్యవసాయం పరుగులు పెట్టింది. పాలమూరు ప్రాజెక్టు ప్రారంభించుకోబోతున్నాం. ఒక్క కాలేజీ లేని పాలమూరులో ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి. ఇది గొప్ప విజయం. నల్లగొండలో మూడు కాలేజీలు వచ్చాయి. మారుమూల జిల్లాలైన ఆసిఫాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాలు.. అలా అడవి బిడ్డలు నివసించే ప్రాంతాల్లో కూడా మెడికల్ కాలేజీలు స్థాపించుకొని అద్భుతాలు సృష్టించబోతున్నామని కేసీఆర్ తెలిపారు. ఒక దేశం కావొచ్చు.. రాష్ట్రం కావొచ్చు.. ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుందో.. అక్కడ తక్కువ మరణాలు, నష్టాలు సంభవిస్తాయని కేసీఆర్ తెలిపారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మెడికల్ కాలేజీలతో పాటు అద్భుతమైన ఆస్పత్రులను కూడా తీసుకువస్తున్నాం. వందలాది బెడ్స్‌తో మెడికల్ ఫెసిలిటీ వస్తుంది. వైద్యారోగ్య శాఖ చాలా విజయాలు సాధించింది. దేశంలో ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. ఇది మన సాధించిన ఘనత. రాష్ట్రం ఏర్పడే నాటికి 17 వేల పడకలు ఉంటే.. ఇప్పుడు 34 వేల పడకలకు చేరుకున్నాం. మరో 6 హాస్పిటల్స్ నిర్మాణంలో ఉన్నాయి. వరంగల్లో అద్భుతమైన హాస్పిటల్ నిర్మాణం జరుగుతోంది. హైదరాబాద్కు నలువైపులా టిమ్స్ నిర్మిస్తున్నాం. గచ్చిబౌలి, ఎల్బీ నగర్, అల్వాల్, ఎర్రగడ్డలో 1000 పడకల చొప్పున హాస్పిటల్స్ నిర్మిస్తున్నాం. నిమ్స్ను మరో 2 వేల పడకలతో విస్తరిస్తున్నాం. ఆస్పత్రుల్లో పడకల సంఖ్య 50 వేలకు చేరుకోబోతోంది. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖను అభినందిస్తున్నాను అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**500 టన్నుల ఆక్సిజన్ ఉత్పత్తి..**

కరోనా టైంలో ఆక్సిజన్ చాలా అవసరం ఉండే. దాన్ని గుణపాఠంగా తీసుకొని ఈరోజు వైద్యారోగ్య శాఖ మంత్రి నేతృత్వంలో 500 టన్నుల ఆక్సిజన్ను ఉత్పత్తి చేసుకుంటున్నాం అని కేసీఆర్ తెలిపారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మౌలిక సదుపాయాలు కల్పించుకున్నాం. 50 వేల పడకలను ఆక్సిజన్ బెడ్స్గా తీర్చిదిద్దుకుంటున్నాం. 10 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్ కూడా అందుబాటులోకి వస్తున్నాయి. పారా మెడికల్ సిబ్బందికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉంది. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా.. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీలు, పారా మెడికల్ కోర్సులు పెట్టాలని చెప్పాం. వాటికి కూడా చర్యలు తీసుకుంటున్నారని సీఎం తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పండుగ వాతావరణంలో నిర్వహించింది. మెడికల్ కాలేజీ ఏర్పాటుతో జిల్లాకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఇటీవల మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయా జిల్లా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. కనీసం 1520 వేల మందితో జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున యువతను, విద్యార్థులను భాగస్వాములను చేశారు. మెడికల్ కాలేజీ ఏర్పాటుతో విద్యార్థులకే కాకుండా దానికి అనుబంధంగా అందుబాటులోకి వచ్చే దవాఖానతో ప్రజలకు ఎలాంటి అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందుతాయో తెలిపారు.

కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల తరగతులను సీఎం కేసీఆర్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



## సర్కారు బడుల్లో అల్పాహారం

### దసరా కానుకగా అక్టోబర్ 24 నుంచి ఈ పథకం అమలు




హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో (ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు) చదువుకునే విద్యార్థినీవిద్యార్థుల కోసం సీఎం అల్పాహార పథకం ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. దసరా కానుకగా అక్టోబర్ 24 నుంచి ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు పోషకాహారం అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయనున్నది. తద్వారా నిరుపేద కుంటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడనుంది. ఉదయాన్నే వ్యవసాయ, కూలీ పనులకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు పడే ఇబ్బందులను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ మానవీయ ఆలోచనకు అద్దం పట్టే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ అల్పాహార పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుంది. కాగా తమిళనాడు రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న 'విద్యార్థులకు అల్పాహారం' పథకం విధానాన్ని పరిశీలించి రావాలని ఐఏఎస్ అధికారుల బృందాన్ని సీఎం కేసీఆర్ ఇటీవలే పంపించారు. తమిళనాడు వెళ్లిన అధికారుల బృందం.. అక్కడ పథకం అమలవుతున్నీ తీరుపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించింది. అలాగే తమిళనాడులో కేవలం ప్రాథమిక పాఠశాలల వరకే విద్యార్థులకు అల్పాహారం పథకం అమలు చేస్తున్నారనే విషయాన్నీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లింది. అయితే విద్యార్థుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించిన కేసీఆర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకే కాకుండా ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కూడా బ్రేక్‌ఫాస్ట్‌ను అందజేయాలని నిర్ణయించారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ప్రతి యేటా దాదాపు రూ.400 కోట్ల అదనపు భారం పడనున్నది.

## బీసీ, మహిళా రిజర్వేషన్లపై బీఆర్ఎస్ పట్టు

- చట్ట సభల్లో బీసీ, మహిళా రిజర్వేషన్ బిల్లులు ప్రవేశపెట్టాలి..
- ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ లేఖ
- పార్లమెంట్ ప్రత్యేక మీటింగ్‌లో బిల్లు
- మహిళా రిజర్వేషన్‌పై ఏకగ్రీవ తీర్మానం

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): చట్టసభల్లో 33 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుతో సహా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ఈనెల 18 నుంచి నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కచ్చితంగా ప్రవేశపెట్టాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు శుక్రవారం ప్రగతి భవన్‌లో సమావేశమైన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన శుక్రవారం బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ (ఓబీసీ) బిల్లు, మహిళా బిల్లులను పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టే దిశగా పార్టీ ఎంపీలు చేపట్టాల్సిన కార్యాచరణ సంబంధిత అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. మహిళా సంక్షేమం, బీసీల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి వున్నదని, దేశవ్యాప్తంగా వారి హక్కులను కాపాడేందుకు ఎప్పటికప్పుడు తన గళాన్ని వినిపిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ దిశగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో పార్టీ డిమాండ్లను రాజ్యసభ, లోక్ సభల్లో ఎంపీలు లేవనెత్తాలని అధినేత సీఎం కేసీఆర్ సూచించారు. బీసీ (ఓబీసీ) కులాలను సామాజిక విద్య ఆర్థిక రంగాల్లో దేశవ్యాప్తంగా మరింత ముందుకు నడిపించాల్సి న బాధ్యత కేంద్రం ప్రభుత్వం మీద ఉన్నదని సమావేశం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం బీసీల అభివృద్ధి సంక్షేమం దిశగా అమలు చేస్తున్న పథకాలు కార్యాచరణ సత్ఫలితాలనిస్తున్నాయని, అవి దేశానికే ఆదర్శంగా నిలిచాయని సమావేశం విశ్లేషించింది. ముఖ్యంగా రాజకీయ అధికారంలో బీసీల భాగస్వామ్యం మరింత పెంచడం ద్వారానే వారి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ పునరుద్ఘాటించింది. అందులో భాగంగా బీసీ (ఓబీసీ)లకు పార్లమెంటు అసెంబ్లీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాల్సిందేనని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ దిశగా ఈ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కేంద్రాన్ని డిమాండు చేసింది. సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురుషునితో సమానంగా రాణించినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అధినేత సీఎం కేసీఆర్ అధ్యక్షతన సమావేశమైన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం పునరుద్ఘాటించింది. మహిళల భాగస్వామ్యాన్ని రాజకీయ అధికారంలో కూడా మరింతగా పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని డిమాండు చేసింది. బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాల మేరకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు భారత ప్రధాని నరేంద్ర మోదీకి మహిళా రిజర్వేషన్లపై లేఖ రాశారు.






## కేసీఆర్ కిట్ అంటే నాలుగు సబ్బులు.. మూడు వస్తువులు కాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్‌పై సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కిట్ అంటే నాలుగు సబ్బులు.. మూడు వస్తువులు కాదు అని స్పష్టం చేశారు. వేజ్ లాస్ను భర్తీ చేయడమే కేసీఆర్ కిట్ వెనుకాల ఉన్న ఫిలాసఫీ అని కేసీఆర్ వివరించారు. ప్రగతి భవన్ నుంచి వర్చువల్ విధానంలో 9 మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. నీతి ఆయోగ్ ఇచ్చే హెల్త్ డిపార్ట్మెంట్ ఇండికేటర్స్‌లో 2014లో మన ర్యాంకు 11 వస్థానంలో ఉండేది. ఇప్పుడు దేశంలో 3వ స్థానానికి ఎదిగాం అని కేసీఆర్ తెలిపారు. పేద ప్రజలు ప్రసూతి సందర్భం వస్తే చాలా బాధలు పడేవారు. ప్రయివేటు ఆస్పత్రుల దోపిడీతో, అనవసరమైన ఆపరేషన్లు చేసేవారు. దీన్ని సమాజం నుంచి ఎలా బయటపడేయాలనే ఆలోచనతో చాలా పెద్ద ఎత్తున ఒక ప్రణాళిక బద్ధంగా కేసీఆర్ కిట్ ప్రారంభించుకున్నాం. నిరుపేద మహిళలు గర్భం దాల్చిన తర్వాత కూడా కూలీ పనులు చేస్తుంటారు. అది తల్లి ఆరోగ్యానికి కానీ, శిశువు ఆరోగ్యానికి కానీ మంచిది కాదు. దాన్ని నివారించేందుకు, వారు కూలీకి వెళ్లే డబ్బులను భర్తీ చేసేందుకు మానవీయ కోణంలో తీసుకొచ్చిందే కేసీఆర్ కిట్. కేసీఆర్ కిట్ అంటే నాలుగు సబ్బులు.. మూడు వస్తువులు కాదు. దాని వెనుకాల ఉన్న ఫిలాసఫీ ఏంటంటే.. వేజ్ లాస్‌ను భర్తీ చేయడమే కేసీఆర్ కిట్ వెనుకాల ఉన్న ఫిలాసఫీ. అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణిలను ఆస్పత్రులకు తీసుకొచ్చి చికిత్స చేయిస్తున్నాం. డెలివరీ తర్వాత తల్లీబిడ్డలను వారిని ఇంటికి తరలిస్తున్నాం. ఇలాంటి సౌకర్యం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదు. ఈ పథకాల వల్ల అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ప్రయివేటు ఆస్పత్రుల దోపిడీ నుంచి ప్రజలు రక్షించబడ్డారు. కేసీఆర్ కిట్‌తో పాటు న్యూట్రిషన్ కిట్ ప్రవేశపెట్టాం. న్యూట్రిషన్ కిట్ ద్వారా మంచి పోషకాహారం అందిస్తున్నాం. ఆరోగ్యకరమైన సమాజం తయారు కావాలన్నదే ప్రధాన లక్ష్యమని కేసీఆర్ స్పష్టం చేశారు. ఒక్క జనరేషన్ దెబ్బతిన్న కోలుకోవడానికి 75 సంవత్సరాలు పడుతుంది అని కేసీఆర్ తెలిపారు. ఈ సమస్యను అధిగమించాలంటే గర్భంలో పెరిగే శిశువుగా బాగుండాలి. అందుకు న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నాం. దీంతో ఫ్యూచర్ జనరేషన్స్ బాగుంటాయి. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అమ్మ ఒడి పథకాల ద్వారా ప్రభుత్వ ఆస్పత్రలుల్లో 76 శాతం ప్రసవాలు జరుగుతున్నాయి. మాతా,శిశు మరణాలను నివారించాం. 2014లో తల్లులు 92 మంది చనిపోతే ఇవాళ 43కు తగ్గించాం. శిశు మరణాలను 21కి తగ్గించాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు జరిగేతే.. ఇప్పుడు 76 శాతానికి పెంచాం. పారా మెడికల్ కోర్సులో కూడా ప్రారంభించబోతున్నాం. దేశంలో వైద్య విప్లవం సాధించాం. భవిష్యత్లో వైద్య విద్యార్థులకు అండగా ఉంటాం అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి..

### విచారణ 20కి వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంలో భాజపా నేత, ఎంపీ బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయింది. సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ వాంగ్మూలాన్ని అడ్వొకేట్ కమిషనర్ నమోదు చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ ఎన్నికను కొట్టివేసి.. తనను ప్రకటించాలని కోరుతూ బండి సంజయ్ 2019లో హైకోర్టులో పిటిషన్ వేశారు. సాక్షుల విచారణ, ఆధారాల పరిశీలన కోసం విశ్రాంత జిల్లా జడ్జిని అడ్వొకేట్ కమిషనర్గా హైకోర్టు నియమించింది. అడ్వొకేట్ కమిషనర్ ఎదుట బండి సంజయ్ గతంలో హాజరై వివరాలు సమర్పించి, వాంగ్మూలం ఇచ్చారు. పిటిషనర్ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలని గంగుల కమలాకర్ తరపు న్యాయవాది కోరడంతో అడ్వొకేట్ కమిషనర్ అంగీకరించారు. పార్లమెంటు సమావేశాలు, వ్యక్తిగత పనులు, అమెరికా పర్యటన తదితర కారణాలతో క్రాస్ ఎగ్జామినేషన్కు పలుమార్లు వాయిదా కోరడంతో ఇటీవల అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు.. సైనిక సంక్షేమ నిధికి రూ.50వేలు చెల్లించాలని బండి సంజయ్ను ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు సైనిక సంక్షేమ నిధికి రూ.50వేలు చెల్లించిన సంజయ్.. క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి చేశారు. గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంపై విచారణ సెప్టెంబరు 20న జరగనుంది.

## టెట్ పరీక్షకు వెళ్లి.. గర్భిణి మృతి!

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): టెట్ పరీక్ష రాసేందుకు వెళ్లిన ఎనిమిది నెలల గర్భిణి పరీక్ష కేంద్రంలోనే మృతి చెందింది. ఈ ఘటన పటాన్చెరు మండలం ఇస్నాపూర్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగింది. గచ్చిబౌలి ఇంద్రానగర్‌కు చెందిన రాధిక.. భర్త, తన ఇద్దరు పిల్లలు అమృత వర్షిణి, కాత్యాయనితో కలిసి పరీక్ష కేంద్రానికి వెళ్లారు. పరీక్ష ప్రారంభ సమయం దగ్గర పడటంతో.. వేగంగా పరీక్ష కేంద్రంలోని గదికి వెళ్లేందుకు రాధిక ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆమె వేగంగా వెళ్లడంతో బీపీ ఎక్కువై చెమటలు బాగా పట్టి పరీక్ష నిర్వహించే గదిలోనే పడిపోయింది. హుటాహుటిన రాధికను పటాన్చెరు ప్రభుత్వ ఆస్పత్రికి ఆమె భర్త అరుణ్ తీసుకెళ్లారు. అయితే అప్పటికే రాధిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గుండెపోటు వచ్చి ఆమె చనిపోయి ఉండవచ్చని వైద్యులు భావిస్తున్నారు.

# శుభ్‌మన్ గిల్ సెంచరీ వృథా..
## ఉత్కంఠ పోరులో టీమిండియా ఓటమి



ఆసియా కప్ చివరి సూపర్ 4 మ్యాచ్‌లో టీమిండియా పోరాడి ఓడిపోయింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో చివరి ఓవర్ వరకు ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించింది. 266 పరుగుల ఛేదనలో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(121 : 133 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సు) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో అక్షర్ పటేల్(42), శార్దూల్ ఠాకూర్(11) ఎనిమిదో వికెట్‌కు విలువైన 40 పరుగులు జోడించారు. అయితే.. చివరి రెండు ఓవర్లో 17 రన్స్ అవసరం అయ్యాయి. 19వ ఓవరల్ వేసిన ముస్తాఫిజుర్ రెండు బంతుల తేడాతో ఈ ఇద్దరినీ పెవిలియన్ పంపాడు. 50వ ఓవర్ నాలుగో బంతికి షమీ(5) రనౌటయ్యాడు. దాంతో, బంగ్లా 6 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది.

ఈజీగా గెలుస్తుందనుకున్న భారత్‌కు బంగ్లా బౌలర్లు షాకిచ్చారు. యువ పేసర్ తంజిమ్ హాసేన్ షకిబ్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో కెప్టెన్ రోహిత్ శర్మ(0) డకౌటయ్యాడు. తొలి మ్యాచ్ ఆడుతున్న తెలంగాణ కుర్రాడు తిలక్ వర్మ(5) నిరాశపరిచాడు. గత మ్యాచ్ హీరోలు కేఎల్ రాహుల్(19), ఇషాన్ కిషన్(5) వెంట వెంటనే ఔటయ్యారు. షకిబుల్ హసన్ ఓవర్లో సూర్యకుమార్ యాదవ్(26), ముస్తాఫిజుర్ బౌలింగ్‌లో రవీంద్ర జడేజా(7) బౌల్ కావడంతో, 170 పరుగుల వద్ద ఇండియా ఆరో వికెట్ కోల్పోయింది. అక్కడి నుంచి గిల్ ఒంటి చేత్తో భారత స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించాడు. సెంచరీ తర్వాత ధాటిగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. నామమాత్రమైన మ్యాచ్‌లో భారత స్టార్ బౌలర్ బుమ్రా, కుల్‌దీప్ యాదవ్‌కు విశ్రాంతినిచ్చారు. దాంతో బంగ్లా 8 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. కెప్టెన్ షకిబుల్ హసన్(80), తౌహిద్ హృదోయ్(54) అర్ధ శతకాలతో అదుకోగా.. చివర్లో వచ్చిన నసుమ్ అహ్మద్(44) దంచి కొట్టాడు. దాంతో, బంగ్లా పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. భారత బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 3 వికెట్లతో, షమీ 2 వికెట్లతో రాణించారు. ఆ ఇద్దరి పోరాటంతో..

టాస్ ఓడిన బంగ్లాకు షమీ షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ లిట్టన్ దాస్(0)ను డకౌట్ చేశాడు. మరో ఓపెనర్ తంజిద్ హసన్(13)ను శార్దూల్ ఠాకూర్ బౌల్ చేశాడు. అనాముల్ హక్(4)ను కూడా శార్దూల్ పెవిలియన్ పంపాడు. దాంతో బంగ్లా 10 ఓవర్లలో3 వికెట్ల నష్టానికి 44 పరుగులు చేసింది. అలాంటిది 265 పరుగులు చేయగలిగిందంటే అందుకు కారణం షకిబ్, తౌహిద్. టెయిలెండర్ బ్యాటర్ నసుమ్ భారత బౌలర్లను ఉతికారేస్తూ బంగ్లాకు భారీ స్కోర్ అందించాడు.

# అప్పటివరకు పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవ్



పాకిస్థాన్‌తో క్రికెట్‌పై భారత ప్రభుత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపేవరకు పాకిస్థాన్తో క్రికెట్‌తో పాటు ఎటువంటి క్రీడా కార్యక్రమాలు ఉండవని స్పష్టం చేసింది. జమ్మూ- కశ్మీర్లోని అనంతనాగ్లో ఉగ్రవాదులతో ఎన్ కౌంటర్లో ముగ్గురు అధికారులు అమరులైన పరిణామాల నడుమ కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా స్పందించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అరికట్టేవరకు భారత్-పాక్ల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ మ్యాచ్లు ఉండవని బీసీసీఐ ఇప్పటికే నిర్ణయం తీసుకుందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. దేశప్రజల మనోభావాలకు అనుగుణంగా నడచుకోవాల్సి ఉంటుందని చెప్పారు. రాజస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన.. మీడియా సమావేశంలో అడిగిన ఓ ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు. ఇదే విషయంపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మీడియాతో మాట్లాడుతూ.. పాకిస్థాన్తో ద్వైపాక్షిక సిరీస్ ఉండదని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి మన దగ్గర స్పష్టమైన విధానముందన్నారు. ఇదే సమయంలో ఉగ్ర మూకలపై కఠినంగా వ్యవహరించాలని రాజీవ్ శుక్లా డిమాండ్ చేశారు. ఇక శ్రీలంకపై ఓటమితో ఆసియా కప్ నుంచి పాకిస్థాన్ నిష్క్రమించింది. మరోవైపు.. అక్టోబరులో జరగనున్న వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా అక్టోబరు 14న పాక్‌తో భారత్ తలపడనుంది.

# సెంచరీతో కదం తొక్కిన శుభ్‌మన్ గిల్..
## విజయానికి చేరువైన టీమిండియా

ఈ ఏడాది సూపర్ ఫామ్లో ఉన్న భారత ఓపెనర్ శుభ్మన్ గిల్(110 నాటౌట్ : 122 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సు) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆసియా కప్ చివరి సూపర్ 4 మ్యాచ్లో బంగ్లాదేశ్పై సెంచరీ బాదాడు. తంజిమ్ హాసేన్ షకిబ్ ఓవర్లో రెండు రన్స్ తీసి వందకు చేరువయ్యాడు. ఆ తర్వాత రెండు బంతుల్ని గిల్ బౌండరీకి తరలించాడు. దాంతో, ఇండియా 40 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 188 రన్స్ కొట్టింది. గిల్కు తోడుగా అక్షర్ పటేల్(5) ఆడుతున్నాడు. ఇండియా విజయానికి 60 బంతుల్లో 78 పరుగులు కావాలి. 266 పరుగుల ఛేదనలో ఈజీగా గెలుస్తుందనుకున్న భారత్‌కు బంగ్లా బౌలర్లు షాకిచ్చారు. ముస్తాఫిజుర్ ఓవర్లు రవీంద్ర జడేజా (7), షకిబుల్ హసన్ వేసిన 33వ ఓవర్లో సూర్యకుమార్ యాదవ్(26) బౌల్ అయ్యారు. దాంతో, 170 పరుగుల వద్ద ఇండియా ఆరో వికెట్ కోల్పోయింది.




# బ్లాక్ ఫిట్‌లో 'ఇస్మార్ట్' బ్యూటీ




టాలీవుడ్ యంగ్ బ్యూటీ ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. మొదటి సినిమాతో నటిగా మంచి మార్కులు వేయించుకుంది.. ఆ తర్వాత రెండు మూడు సినిమాలు చేసిన కూడా పెద్దగా హిట్ టాక్‌ను అందుకోలేదు.. కానీ సోషల్ మీడియాలో మాత్రం హాట్ ఫొటోలతో కుర్రాళ్లను రెచ్చ గొడుతుంది.. తాజాగా బ్లాక్ డ్రెస్సులో హాట్ అందాలతో ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.. ఆ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.. ఈ కన్నడ బ్యూటీ నభా నటేష్ నెట్టింట అందాల దుమారం రేపుతోంది. బ్యాక్ టు బ్యాక్ ఫొటోషూట్లతో అదర గొడుతోంది. గ్లామర్ విందుతో కుర్రాళ్లను చూపు తిప్పుకోకుండా చేస్తోంది. లేటెస్ట్ ఫొటోషూట్‌తో స్టన్నింగ్‌గా దర్శనమిచ్చింది.. న్యూ ఫొటో షూట్‌తో నభా బ్లాక్ అవుట్ ఫిట్‌లో మెరి సింది. బీచ్ వేచ్ లాంటి డ్రెస్‌లో అందాల వరద పారించింది. నెవర్ బిఫోర్ లుక్‌లో పరువాలను ప్రదర్శించింది. ఘాటు ఫోజులతో హీటు పెంచేసింది.. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు హాట్ అందాలతో హీటెక్కించింది.. ప్రస్తుతం నభా పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. కన్నడ భామ గ్లామర్ ట్రీట్‌కు కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు.

మనం సినిమా manamcinema

# సినిమాలు చేస్తున్నంతకాలం.. ఏటా ఏదో సాయం చేస్తా
## విజయ్ దేవరకొండ




హీరో విజయ్ దేవరకొండ తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకొని.. వంద కుటుంబాల ఆనందానికి కారణమయ్యారు. తాజాగా 'ఖుషి' సక్సెస్ మీట్లో ఇచ్చిన మాట ప్రకారం ఎంపిక చేసిన వంద కుటుంబాలకు రూ.లక్ష రూపాయల చెక్‌ను ఆయన అందించారు. దీనికి సంబంధించిన వీడియోను తన సోషల్ మీడియాలో ఖాతాలో పంచుకున్న విజయ్.. ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే దానికి #SpreadingKushi అనే హ్యాష్ ట్యాగ్ను జోడించారు.

'నాకు ఇప్పుడు నిజమైన సంతోషం, సంతృప్తి లభించాయని భావిస్తున్నా. మీరంతా కూడా ఆనందంగా ఉన్నారని అనుకుంటున్నా. నేను ఆరోగ్యంగా, పని చేస్తున్నంతకాలం ప్రతి ఏడాది ఏదో ఒక సాయం చేస్తూనే ఉంటా. ఇవన్నీ నా వ్యక్తిగత కోరికలు. చిన్నప్పుడు మా ఆర్థిక పరిస్థితి బాగలేక నేను కొన్ని ఆనందాలకు దూరమయ్యాను. అందుకే ఇప్పుడు నా సంపాదనలో ఇలా సాయం చేస్తున్నా. మా తమ్ముడి ఇంజనీరింగ్ ఫీజు కట్టడానికి మా తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడ్డారు. ఎవరైనా రూ.లక్ష ఇస్తే బాగుండని అప్పుడు అనుకున్నా. ఇప్పుడు నేనిచ్చిన ఈ రూ.లక్ష రూపాయలు మీకు ఏదోరకంగా ఉపయోగపడి మీ అవసరాలు తీరితే అదే చాలు. మీరు నాపై చూపించే ప్రేమాభిమానాలకు ఎప్పటికీ రుణపడి ఉంటా' అని విజయ్ దేవరకొండ అన్నారు. డబ్బులు అందుకున్న వారు ఎవరూ తనకు థ్యాంక్స్ చెప్పొద్దని విజయ్ కోరారు. ప్రేక్షకుల అభిమానం చాలని ఆయన అన్నారు. ఇక ఈ వీడియో చూసిన ఫ్యాన్స్ 'రియల్ హీరో' అంటూ ప్రశంసిస్తున్నారు. ఇక సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఖుషి' మంచి ప్రేక్షకాదరణ పొందింది. ఆరాధ్య, విప్లవ్ పాత్రల్లో సమంత , విజయ్ దేవరకొండల నటనకు యూత్ ఫిదా అయ్యారు. దీంతో ఈ చిత్రం నిర్మాతలకు లాభాలు తెచ్చిపెట్టింది. అలాగే ఈ సినిమాలోని పాటలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.

# నాకు పచ్చబొట్లంటే పిచ్చి..



స్టార్ హీరోయిన్ శృతిహాసన్ తాను సినిమాల్లోకి రాకపోయుంటే ఏ వృత్తిలో స్థిరపడేదో వెల్లడించింది. రీసెంట్‌గా ఇన్‌స్టాలో ఆస్క్ మీ ఎనీథింగ్ సెషన్ నిర్వహించిన ఆమె అభిమానులు అడిగిన ప్రతి ప్రశ్నకు ఆన్సర్ చేసింది. ఈ మేరకు 19ఏళ్ల వయసులోనే టాటూస్ వేయించుకున్నానని, ఒకవేళ నటిని కాకుంటే ముఖం, ఒంటినిండా పచ్చబొట్లు వేయించుకునే దాన్నని చెప్పింది. ఇక తాను సినిమాల్లోకి రాకపోతే సేల్స్ గర్ల్స్ వర్క్ చేయాలని కోరిక ఉండేదని, షాపింగ్ వెళ్లినపుడు ఇప్పటికీ వాళ్లతో చాలాసేపు ముచ్చటిస్తానని తెలిపింది. ఇక సున్నిత మనస్తత్వం కలిగివున్న తాను చిన్న చిన్న విషయాలకే ఏడుస్తానని, అయితే అది అందరిముందు కాదని తెలిపింది. 'శంతను ఆర్ట్ నచ్చి ఇన్‌స్టాలో ఫాలో అయ్యాను. అలా మా ప్రేమ మొదలైంది. బోరింగ్ ప్రశ్నలు నాకు అసలే నచ్చవు. నా దృష్టిలో నేను స్టార్‌గా భావించను. మా నాన్నే పెద్ద హీరో. నేను స్వయంగా సంపాదించుకున్నదే నాదిగా భావిస్తా. యాక్టింగ్, సింగింగ్ అంటే చాలా ఇష్టం అంటూ పలు విషయాలు చెప్పుకొచ్చింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.